



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 317 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 22 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :317 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 22 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే మన టార్గెట్

- 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సమీక్ష
- అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో, ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నూతనంగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సోమవారం నాడు సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాయలసీమలోని శ్రీసిటీ, హిందూపూర్, కొప్పర్తి వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని, ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 2025-30 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆయన నిర్దేశించారు.

### 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరేలా నూతన పాలసీ

అధికారులు వివరించిన వివరాల ప్రకారం, దేశీయంగా ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించి, ఉత్పత్తిని పెంచడం, ఎగుమతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేశారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని, ఈ రంగంలో భారీ డిమాండ్ ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో 'ఆత్మ నిర్భర్' మరియు 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరాలని సూచించారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం...

'జీరో ఫేర్ టిక్కెట్ల'పై సీఎం చంద్రబాబు ఆదేశం



- గత ఎన్నికల వేళ హామీ ఇచ్చిన కూటమి
- మహిళలకు వెసులబాటు కలిగించనున్న పథకం
- సమీక్ష చేపట్టిన సీఎం చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆగస్టు 15 నుంచి అమలు కానుంది. ఈ పథకంలో భాగంగా మహిళలకు 'జీరో ఫేర్ టిక్కెట్' జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ జీరో ఫేర్ టిక్కెట్‌లో ప్రయాణికుల ప్రయాణ వివరాలు,

వివరాలు 2లో..

## మేము జన సమీకరణ చేయలేదు



- పోలీసు విచారణకు హాజరైన విడదల రజని
- జనం గుండెల్లో జగన్ ఉన్నారని వ్యాఖ్య
- జగన్ కోసం ప్రజలు వారంతట వారే వస్తున్నారన్న రజని

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన కేసులో మాజీ మంత్రి విడదల రజని ఈరోజు సత్తెనపల్లి పోలీసుల

వివరాలు 2లో..

## అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పేర్ని నాని!



- రప్పా రప్పా కాదు... రాత్రికి రాత్రి చేసేయాలన్న పేర్ని నాని
- రాష్ట్ర వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు
- ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను రేపటికి వాయిదా వేసిన హైకోర్టు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఈనెల 8న పామర్రులో చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. రప్పా రప్పా అని చెప్పడం కాదు...

వివరాలు 2లో..

## రేవంత్ 46 సార్లు ఢిల్లీకి వస్తే ప్రధానిని కలిశారు కానీ, రాహుల్ అపాయింట్‌మెంట్ దక్కలేదు

- ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు ఎప్పుడు సమయం కోరినా ఇచ్చారన్న ఎన్ రామచందర్ రావు
- సొంత పార్టీ సీఎంకు రాహుల్ గాంధీ ఎందుకు సమయం ఇవ్వడం లేదని నిలదీత
- బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్న తెలంగాణ బీజేపీ అధినేత



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 46 సార్లు ఢిల్లీకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ లభించలేదని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను మాత్రం కలిశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. ప్రధాని, కేంద్ర మంత్రులు ఆయన ఎప్పుడు కోరినా సమయం ఇచ్చారని గుర్తు చేశారు. కానీ సొంత పార్టీ ముఖ్యమంత్రికి రాహుల్ గాంధీ ఎందుకు సమయం ఇవ్వడం లేదో చెప్పాలని ప్రశ్నించారు.ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడం కేంద్రం బాధ్యత అని చెబుతున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ ఎలా

వివరాలు 2లో..

## జగన్ దురాగతాలను లోక్ సభలో బట్టబయలు చేస్తాం

- లిక్కర్ స్కామ్ పై లోక్ సభలో చర్చిస్తామన్న కృష్ణదేవరాయలు
- మిథున్ రెడ్డిని సిట్ విచారిస్తోందని వ్యాఖ్య
- ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్న ఎంపీ



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ విచారణను సిట్ వేగవంతం చేసింది. మరోవైపు ఈ స్కామ్ పై లోక్ సభలో చర్చిస్తామని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు తెలిపారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడు తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హ యాంలో జగన్ చేసిన దురాగతాలను బట్టబయలు చేస్తామని చెప్పారు. లిక్కర్ స్కామ్ లో వైసీపీ ఎంపీ

వివరాలు 2లో..

## సభలో నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు

- ప్రారంభమైన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు
- ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తున్నారన్న రాహుల్
- ఎన్డీయే ప్రభుత్వం వారికి అనుకూలమైన విధానాలను సృష్టించుకుంటోందని మండిపాటు



**పెన్ పవర్ డెస్క్:** కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతనైన తనకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. సభలో అధికార పక్ష సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంలోని మంత్రులకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి... తనకు మాత్రం తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ... మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకపోవడం

వివరాలు 2లో..

## ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- రాజకీయ పోరాటం చేయొద్దని హితవు
- అది అధికార దుర్వినియోగమేనని ఆగ్రహం
- కర్ణాటక హైకోర్టు తీర్పుపై పిటిషన్ ను తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం

వివరాలు 2లో..



పెన్ పవర్ డెస్క్:సూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) భూముల అక్రమ కేటాయింపుల కేసులో దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి కర్ణాటక హైకోర్టు తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.

## ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్..



- తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన జగదీప్ ధన్‌ఖడ్
- ఆరోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్టు వెల్లడి
- తక్షణమే అమల్లోకి రాజీనామా

పెన్ పవర్ డెస్క్:భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రీతిలో తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాలను చూపుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించిన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే... ప్రధాన లబ్ధిదారుడు జగనే

- ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్
- రూ.3,500 కోట్లు దోచుకున్నారన్న యనమల
- రికవరీ చట్టం అమలు చేయాలని సూచన



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కాంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టయిన నేపథ్యంలో టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు స్పందించారు. ఈ లిక్కర్ స్కాంలో జగన్ రూ.3,500 కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు. ఈ స్కాంలో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే... జగన్ ప్రధాన లబ్దిదారుడు అని యనమల స్పష్టం చేశారు. లిక్కర్ స్కాంలో దోచుకున్న సొమ్మును రాబట్టేందుకు రికవరీ చట్టాన్ని అమలు చేయాలని, లేదా మరో చట్టం తీసుకురావాలని అన్నారు. లిక్కర్ స్కాం కేసును కక్షపూరిత కేసు అని వైసీపీ నేతలు అంటున్నారని, నేరం నుంచి తప్పించుకునేందుకు వారు అలా అంటున్నారని విమర్శించారు. కుంభకోణాలకు పాల్పడిన వారిని ప్రజాకోర్టులోకి తీసుకురావాలని అన్నారు.

## ఎడిటర్ వ్యూ

# అరెస్ట్ తోనే విజయమా?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు కక్ష సాధింపులకు కేరాఫ్ అడ్రస్ లుగా మారాయి. గతంలో ఎన్నడూ లేని పరిస్థితులు ఇప్పుడు నెలకొన్నాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును యాభై రెండు రోజుల పాటు జైలులో ఉంచారు. స్కిల్ డెవలెప్ మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబును నంద్యాల పర్యటనలో ఉండగా అరెస్ట్ చేసి రాజమండ్రి జైలులో ఉంచారు. నాడు చంద్రబాబు అరెస్ట్ తోనే సానుభూతి పెల్లుబుకింది. ఏడు పదులు దాటిన వయసులో చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు నాడు వ్యతిరేకించారు. దాని పర్యవసానమే గత ఎన్నికల్లో వైసీపీ కేవలం పదకొండు సీట్లకే పరిమితమయింది. అమలు చేసిన సంక్షేమ పథకాలు కూడా అక్కరకు రాకుండా పోయాయి.

**కామన్ గా మారిపోవడంతో...**

ఇప్పుడు రాజకీయాల్లో అవినీతి కామన్ అయిపోయింది. అదే సమయంలో సానుభూతి మాత్రం పుష్కలంగా ఉంది. గత ప్రభుత్వంలో అనేక కేసులతో జైలుకు వెళ్లిన అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్రతో పాటు అందరూ మొన్నటి ఎన్నికల్లో గెలుపొందడాన్ని ఎవరూ మరిచిపోలేరు. అవినీతి చేస్తే జైలుకు వెళ్లడం అన్నది ఒకరకంగా కామన్ అయిపోయింది. జైలుకు వెళ్లి వస్తే మాత్రం అవినీతిని పక్కన పెట్టి ప్రజలు సానుభూతితో ఓట్ల వర్షం కురిపించడం మామూలుగా మారిపోయింది. గతంలో ఇలాంటి పరిస్థితులు ఉండేవి కావు. 2019 ఎన్నికల్లోనూ జగన్ లక్ష కోట్ల అవినీతి చేశారంటూ చంద్రబాబు, టీడీపీ పదే పదే ప్రచారం చేసినా గెలుపును ఆపలేకపోయారు.

**అరెస్టయిన వైసీపీ నేతలు...**

ఇప్పుడు టీడీపీ వంతు వచ్చేసింది. వరసబెట్టి వైసీపీ నేతలు అరెస్టవుతున్నారు. నందిగం సురేష్, పోసాని కృష్ణమురళి, వల్లభనేని వంశీ, కాకాణి గోవర్ధన్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మిథున్ రెడ్డి ఇలా అందరూ వివిధ కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చారు. వీరిపైన కూడా సానుభూతి పొంగిపొరలుతుందని గ్యారంటీగా చెప్పొచ్చు. ఇప్పటికే కక్ష సాధింపు చర్యలతో రాజకీయ కక్షలతో అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్న ప్రచారాన్ని వైసీపీ జోరుగా చేస్తుంది. ప్రజలు కూడా ఆ ప్రచారానికి కనెక్ట్ అవుతున్నారు. అంటే జైలుకు వెళ్లిన నేతలపై క్రమంగా జనంలో సానుభూతి పెరుగుతుందని ఖచ్చితంగా అంచనా వేయవచ్చు. అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా చట్ట తన పని తాను చేసుకుపోతుందన్న కామన్ డైలాగులు ఎన్నికల సమయంలో పనిచేసే అవకాశలుండవన్న విశ్లేషణలు వస్తున్నాయి.

**జగన్ అరెస్ట్ కావాలంటూ...**

ఇక మద్యం కుంభకోణం కేసులో వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూడా జైలుకు వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. వైసీపీ నేతలు కూడా కోరుకుంటున్నదదే. మహా అయితే జైలుకు వెళితే రెండు నుంచి మూడు నెలలకు మించి లోపల ఉండమని, బయటకు వచ్చిన తర్వాత ఖచ్చితంగా జనంలోకి వెళ్లడానికి ఒక దారి దొరుకుతుందన్న భావన వైసీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. నాడు టీడీపీ నేతలు కానీ, నేడు వైసీపీ నేతలు కాని ఎన్ని కేసులుంటే అంత రాజకీయంగా మంచిదన్న వాతావరణం ఏర్పడింది. అధికారంలో ఉన్న ప్రతి పార్టీ కూడా జైలుకు వెళ్లివచ్చినంత మాత్రాన గెలిచే అవకాశం ఉండదన్న అతి విశ్వాసాన్ని నాడు వైసీపీ, నేడు టీడీపీ ప్రదర్శిస్తున్నాయి. మరి వచ్చే ఎన్నికల నాటికి ఏం జరుగుతుందో చూడాలి.

# ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే మన టార్గెట్

- మొదటి పేజీ తరువాయి

అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని, ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించడం కీలకమని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని, పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో భూమి లభ్యత కొరత తీవ్రంగా ఉన్నందున, ఏపీలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలు ఉన్నాయని, ఇది రాష్ట్రానికి సానుకూల అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికీ ఓ పారిశ్రామికవేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.

**ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం**

ఇక ఐటీ రంగం విషయానికి వస్తే, విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించడం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో ఐటీ, ఐటీఈఎస్ సంస్థలతో పాటు లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ ప్రాంతాల్లో కో-వర్కింగ్ స్పేస్‌లను కూడా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. విశాఖ, విజయవాడలతో పాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్‌ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే, విద్యా రంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభ్యం అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీ నంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు.

# ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్..

- మొదటి పేజీ తరువాయి

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం ఈ రాజీనామా తక్షణమే అమలులోకి వస్తుంది. ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడానికి మరియు వైద్య సలహాను పాటించడానికి తాను తక్షణమే రాజీనామా చేస్తున్నట్లు జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా లేఖలో వెల్లడించారు. స్థిరమైన మద్దతు మరియు సహకారం అందించారంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మంత్రివర్గ సభ్యులకు వారి అమూల్యమైన సహకారం మరియు మద్దతు పట్ల ధన్‌ఖడ్ ధన్యవాదాలు తెలిపారు. తన పదవీ కాలంలో చాలా నేర్చుకున్నానని, పార్లమెంటు సభ్యుల నుంచి తనకు లభించిన ఆప్యాయత, నమ్మకం మరియు ప్రేమను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని ఆయన అన్నారు. తన పదవీ కాలంలో భారతదేశ ఆర్థిక పురోగతి, అభివృద్ధిని చూసినందుకు ధన్‌ఖడ్ గర్వంగా ఉన్నట్లు పేర్కొన్నారు. "భారత్ ప్రపంచ ఖ్యాతి, అద్భుతమైన విజయాలతో నేను గర్వపడుతున్నాను. దేశం ఉజ్వల భవిష్యత్తుపై నాకు గట్టి నమ్మకం ఉంది" అని ఆయన తన వీడ్కోలు సందేశంలో తెలిపారు.

జగదీప్ ధన్‌ఖడ్ 2022 ఆగస్టు 11 నుంచి భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు అందుకున్నారు. రాజ్యసభ ఛైర్మన్‌గా సేవలు అందించారు. అంతకుముందు, ఆయన 2019 నుంచి 2022 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా కూడా పనిచేశారు. తన రాజీనామాకు ముందు, ఆయన పార్లమెంటు వర్షాకాల సమావేశాలను రాజ్యసభ ఛైర్మన్‌గా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా, రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఆయన రాజకీయ పక్షాలను కోరారు.

# ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

ఈ పిటిషన్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ల ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. భూముల అక్రమ కేటాయింపుల వ్యవహారంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతి, రాష్ట్ర మంత్రి సురేశ్ లకు జారీ చేసిన సమన్లను హైకోర్టు కొట్టివేసిందని ఈడీ గుర్తుచేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్ ను పరిశీలిస్తూ.. ఈ వ్యవహారంలో ఈడీ రాజకీయ పోరాటం చేస్తోందని సుప్రీం ధర్మాసనం విమర్శించింది. ఇది ముమ్మాటికీ అధికార దుర్వినియోగం కిందకే వస్తుందని

వ్యాఖ్యానించింది. పిటిషన్ పరిగణనలోకి తీసుకోవడంలేదని స్పష్టం చేసింది. ఈడీని రాజకీయ పోరాటాలకు ఎందుకు ఉపయోగిస్తున్నారంటూ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ కేసు విచారణకు స్వీకరించడంపై సీజేఐ బెంచ్ అయిష్టత వ్యక్తం చేసింది.

# మేము జన సమీకరణ చేయలేదు

- మొదటి పేజీ తరువాయి

ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం రజని మాట్లాడుతూ... జగన్ పర్యటనకు జన సమీకరణ చేశామని కేసులు పెట్టారని తెలిపారు. తాము జన సమీకరణ చేయలేదని... జగన్ పర్యటకు వస్తున్నారని తెలిసి ప్రజలు వారంతట వారే తరలి వస్తున్నారని చెప్పారు. జనం గుండెల్లో జగన్ ఉన్నారని... ప్రత్యేకంగా జన సేకరణ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. జగన్ పర్యటనకు అనేక ఆంక్షలు పెట్టారని రజని అన్నారు. పోలీసుల ద్వారా పర్యటనను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. చంద్రబాబు పాలనలో మోసపోయామని జగన్ కు ప్రజలు చెబుతున్నారని అన్నారు.

ఏడాది కాలంగా వైసీపీ నేతలను, కార్యకర్తలను వేధిస్తున్నారని విమర్శించారు. మిథున్ రెడ్డిపై కూడా తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేశారని మండిపడ్డారు. జగన్ చుట్టూ ఉన్న వారందరినీ అరెస్ట్ చేయాలని చూస్తున్నారని విమర్శించారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం...

- మొదటి పేజీ తరువాయి

ఉచిత ప్రయాణం వల్ల వారికి ఆదా అయిన మొత్తం, మరియు ప్రభుత్వం 100 శాతం రాయితీని ఇస్తుందనే వివరాలను స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. దీనివల్ల రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులందరికీ తాము ఎంత లబ్ధి పొందారనే విషయం సులభంగా తెలుస్తుందని అన్నారు. ఇందుకోసం అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాల అమలు, వాటి ఆర్థిక భారంపై కూడా అధికారులతో చర్చించారు. ఈ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15 నుంచి సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

**ఆర్టీసీని లాభాల బాట పట్టించాలి: ముఖ్యమంత్రి**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు నేపథ్యంలో ఆర్టీసీకి ఆర్థిక భారం తగ్గించి, సంస్థను లాభాల బాట పట్టించే మార్గాలపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. ఆదాయ మార్గాలను పెంపొందించడం, నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభసాటిగా మార్చాలని సూచించారు. లాభాల ఆర్జన కోసం ఎలాంటి విధానాలు తీసుకురావాలి అనే దానిపై కార్యాచరణ రూపొందించాలని కోరారు.

**ఇకపై ఏసీ ఎలక్రిక్ బస్సుల కొనుగోలుకు ప్రాధాన్యత**

రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్రిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్న బస్సులను కూడా ఎలక్ట్రికల్ బస్సులుగా మార్చడం ద్వారా నిర్వహణ వ్యయం తగ్గుతుందని అన్నారు. ఈ బస్సులకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని కూడా సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ చర్యల ద్వారా ఆర్టీసీ స్వయంసమృద్ధి సాధించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## జగన్ దురాగతాలను లోక్ సభలో బట్టబయలు చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

మిథున్ రెడ్డిని సిట్ విచారిస్తోందని తెలిపారు. పార్లమెంట్ లో రైతు సమస్యలు, పంట గిట్టుబాటు ధరలపై కూడా చర్చిస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.

## అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పేర్ని నాని!

- మొదటి పేజీ తరువాయి

రాత్రికి రాత్రి చేసేయాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలతో దుమారం రేగింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఆయన వ్యాఖ్యానించారని ఆరోపిస్తూ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. తనను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయనే ఆలోచనతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన విన్నపాన్ని తోసిపుచ్చిన హైకోర్టు తదుపరి విచారణను రేపటికి (జులై 22) వాయిదా వేసింది. ఈ క్రమంలో పేర్ని నాని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. పేర్ని నాని కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. రేపటి హైకోర్టు విచారణ అనంతరం ఆయన వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## రేవంత్ 46 సార్లు ఢిల్లీకి వస్తే ప్రధానిని కలిశారు కానీ, రాహుల్ అపాయింట్‌మెంట్ దక్కలేదు

- మొదటి పేజీ తరువాయి

తీసుకువచ్చారని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని అన్నారు. అసాధ్యమని తెలిసినప్పటికీ బిల్లు తీసుకురావడం సరికాదని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బిల్లు తీసుకువచ్చారని ఆరోపించారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీపై నిందలు వేస్తే సహించేది లేదని అన్నారు. ముస్లింలకు ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్ తొలగించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే సుప్రీంకోర్టు కూడా అనుమతించదని రామచందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని ఎలా నడపాలనే విషయమై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు తాను ఢిల్లీ వచ్చానని ఆయన వెల్లడించారు.

## సభలో నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు

- మొదటి పేజీ తరువాయి

ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమేనని రాహుల్ అన్నారు. లోక్ సభలో చర్చ ప్రారంభమైన వెంటనే ప్రధాని మోదీ వెళ్లిపోయారని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అన్ని విషయల్లో వారికి అనుకూలమైన కొత్త విధానాలను సృష్టించుకుంటోందని విమర్శించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ తో పాటు, పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్ సభలో విపక్ష పార్టీల సభ్యులు ఆందోళనకు దిగారు. విపక్ష పార్టీలు ఆందోళనను విరమించాలని లోక్ సభ స్పీకర్ పలుమార్లు విన్నవించినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో, స్పీకర్ సభను కాసేపు వాయిదా వేశారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం...

- మొదటి పేజీ తరువాయి

ఉచిత ప్రయాణం వల్ల వారికి ఆదా అయిన మొత్తం, మరియు ప్రభుత్వం 100 శాతం రాయితీని ఇస్తుందనే వివరాలను స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. దీనివల్ల రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులందరికీ తాము ఎంత లబ్ధి పొందారనే విషయం సులభంగా తెలుస్తుందని అన్నారు. ఇందుకోసం అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాల అమలు, వాటి ఆర్థిక భారంపై కూడా అధికారులతో చర్చించారు. ఈ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15 నుంచి సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

**ఆర్టీసీని లాభాల బాట పట్టించాలి: ముఖ్యమంత్రి**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు నేపథ్యంలో ఆర్టీసీకి ఆర్థిక భారం తగ్గించి, సంస్థను లాభాల బాట పట్టించే మార్గాలపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. ఆదాయ మార్గాలను పెంపొందించడం, నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభసాటిగా మార్చాలని సూచించారు. లాభాల ఆర్జన కోసం ఎలాంటి విధానాలు తీసుకురావాలి అనే దానిపై కార్యాచరణ రూపొందించాలని కోరారు.

**ఇకపై ఏసీ ఎలక్రిక్ బస్సుల కొనుగోలుకు ప్రాధాన్యత**

రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్రిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్న బస్సులను కూడా ఎలక్ట్రికల్ బస్సులుగా మార్చడం ద్వారా నిర్వహణ వ్యయం తగ్గుతుందని అన్నారు. ఈ బస్సులకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని కూడా సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ చర్యల ద్వారా ఆర్టీసీ స్వయంసమృద్ధి సాధించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా



# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదు

పిజిఆర్ఎస్ కు అందిన 148 వినతులు..

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జూలై 21 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్ )లో వచ్చిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించ రాదని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తేల్చిచెప్పారు. అర్జీలపై సత్వరమే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్ఓ కె.హేమలత, ఎస్డీసీ డా. పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణిలతో కలిసి ప్రజల నుంచి 148 వినతులను కలెక్టర్ స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను తక్షణమే పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగంగా పరిష్కరించినపుడే ప్రభుత్వ అధికారులపై ప్రజలకు విశ్వాసం కలుగుతుందని, దానితో పాటు మన్ననలు పొందవచ్చున్నారు.

అనంతరం పార్వతీపురం మండలం కోటవానివలసకు చెందిన అల్లూ ఆధ్యశ్రీకి మూడు చక్రాల సైకిలును, జియ్యమ్మవలసకు చెందిన ఎన్.గిరిధర్ పాత్రోకు హీరింగ్ ఎయిడ్స్ పరికరాలను కలెక్టర్ పంపిణీ చేశారు.

**కాగా పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలలో కొన్ని..**

పాచిపెంట మండలం దొరలుద్దండిలో గల ప్రాథమిక పాఠశాల స్లాబ్ నీరు చిమ్ముతుందని, వర్షాకాలంలో విద్యార్థులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని, కావున వాటికి మరమ్మతులు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డి. ప్రసాద్ తదితరులు దరఖాస్తు అందజేశారు.

బెలగాంలోని బూరాడ వీధికి కాలువలు లేక వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉండడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, కావున కాలువ నిర్మాణం చేపట్టాలని డి.రాధిక, వీధివాసులు కోరారు.

పంట పొలాలకు వెళ్లే దారిలో అటవీ శాఖ మొక్కలు నాటారని, దానివల్ల పొలాలకు వెళ్ళుటకు దారి లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని మక్కువ మండలం అలుగురువు గ్రామానికి చెందిన ఎస్.ముసిరి, ఇతర రైతులు అర్జీ అందజేశారు.

జియ్యమ్మవలసకి చెందిన గోపాలశెట్టి, వెంకటరమణ తమకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

సర్వేనెం.372/3లో 5 సెంట్లు తన తల్లి పేరు మీద ఉన్న భూమి ఆక్రమణకు గురైందని, కావున బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని మక్కువ మండలం డి.శిర్లం గ్రామానికి చెందిన జి.గణేష్ వినతి పత్రం సమర్పించారు.

పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో పొరుగు సేవల్లో విధులు నిర్వహించిన తన తండ్రి మరణించినందున, ఆ ఉద్యోగం తనకు ఇప్పించాలని శీల వినయ్ కుమార్ కోరారు.

పార్వతీపురం మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన ఎన్.యమున తన ఇద్దరు కుమార్తెలకు తల్లికి వందనం మంజూరుకాలేదని, దాన్ని మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో అధికారులు వ్యక్తిగతంగా పర్యటించి అర్జీలను పరిష్కరించాలి





- అర్జీల స్థితి కోసం అర్జీదారులు 1100 కాల్ చేసి సమాచారం తెలుసు కోవాలి
- పి జిఆర్.ఎస్.కు 213 అర్జీలు కలెక్టర్ విజయ క్రిష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,అనకాపల్లి, జులై 21:**ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్. ఎస్.) లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికా రులు వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాల జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, కె ఆర్ ఆర్ సీ పత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్ సుబ్బలక్ష్మి, జిల్లా గృహ నిర్మాణ శాఖ పధక సంచాలకులు శ్రీనివాస్ లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తు ల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖా స్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, అర్జీదారులు తమ అర్జీల స్థితి మరియు సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారు లకు సూచించారు పి.జి.అర్.ఎస్. లో 213 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, డ్వామా పధక సంచాలకులు శచిదేవి, పూర్ణిమ దేవి, జిల్లా పంచాయతీ అధికారి ఈ.సందీప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# చింతపల్లిలో ఉపాధ్యాయుడి మానవత్వానికి మారుపేరు

- ధారకాని వెంకటరమణ దత్తత స్ఫూర్తిగా మారిన ఘటన - విద్యా ప్రియుల ప్రశంసల జల్లు



**చింతపల్లి పెన్ పవర్ జూలై 21 :-** చింతపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర-1 పాఠశాలలో వెలుగు చూసింది. ఎనిమిదో తరగతి విద్యార్థి పాంగి విష్ణు తల్లిదండ్రులు చిన్నతనంలోనే మృతిచెందడంతో అనాథగా మిగిలాడు. విష్ణు పరిస్థితిని గమనించిన తెలుగు ఉపాధ్యాయుడు ధారకాని వెంకటరమణ తన ఉదారతను చాటుకున్నారు. విష్ణును దత్తత తీసుకొని, పూర్తిస్థాయిలో చదివించేందుకు ముందుకొచ్చిన వెంకటరమణ, అతడి భవిష్యత్తుభద్రమవుతుందని హామీ ఇచ్చారు. విద్యార్థి అక్కున చేరదీసి ప్రేమ, పట్లాభిమానాలతో సాగిపోతున్న ఈ చర్యపై సమాజం ప్రశంసల జల్లు కురిపిస్తోంది. వెంకటరమణ ఉదారతను గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగిన రామరాజు పడాల్, సహచర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఇలాంటి చర్యలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు విద్యా ప్రియులు అభిప్రాయపడ్డారు. ఒక ఉపాధ్యాయుడిగా విద్యార్థి జీవితాన్ని కొత్త మార్గంలో తీసుకెళ్తున్న వెంకటరమణ మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచారు.



# ప్రభుత్వ అనుమతులు అక్కర్లేదా.?

- పంచాయతీ అధికారులు, పాలకులకు ఇష్టారాజ్యం.
- ముడుపులు ఆశిస్తున్నారనే ఆరోపణలు.

**అరకులోయ పెన్ పవర్ 21:** ప్రముఖ గుత్తేదారునికి ప్రభుత్వ అనుమతులు మినహాయింపు ఉంటుందా? ఇది అరకులోయ పట్టణంలో తీరు. గ్రామపంచాయతీ అధికారులు రహస్య ఒప్పందంతో భారీగా ముడుపులకు ఆశిస్తున్నారని, అనుమతి లేకుండానే బహుళ అంతస్తుల నిర్మాణానికి రహస్య ఒప్పందాలు పెట్టుకుంటున్నారని. అరకులోయ మండలం కేంద్రంలో ప్రముఖ నిర్మాణ గుత్తేదారుడికి ప్రభుత్వ అనుమతులు అక్కర్లేదానీ..?.. దర్జాగా ప్రభుత్వ అనుమతులులేని బినామీ నిర్మాణం చేపడుతున్న అధికారులు మాత్రం మౌనంగా ఉంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారుల ప్రోత్సహం.గ్రామ రెవెన్యూ అధికారి అండదండలతో

ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ మండల కేంద్రం పెదలబుడు గ్రామపంచాయతీ ఏరియా ఆసుపత్రి రహదారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన గేటు ఎదురుగా గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ అనుమతులు లేకుండా దర్జాగా అక్రమ బినామీ నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గుత్తేదారుడికి అడిగేవారులేరని ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ అనుమతులులేని నిర్మాణాలు నిర్మిస్తున్న అధికారులు మాత్రం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఈ గుత్తేదారుడికి అరకులోయ ఒక గృహనిర్మాణం,రవ్వలగూడలో అల్లూరి హెూటల్, కొత్తవలసలో వాణిజ్య సముదాయాలు,కురిడి గ్రామంలో స్తిరనివాసములు నిర్మించుకున్నారనీ. ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండానే సంబంధించిన అధికారులకు మభ్యపెట్టి,మచ్చిక చేసుకొని అక్రమ బినామీ నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన గేటు ఎదురుగా నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని. ప్రభుత్వ అనుమతి లేని గృహ నిర్మాణా పనులు నిలుపుదల చెయ్యని స్థానిక గిరిజనులు హెచ్చరిస్తున్నారు.

వివరణ. పంచాయతీ అధికారులకు చరవాణిలో వివరణ కోరగా స్పందించలేదు. రెవెన్యూ శాఖ అధికారులకు వివరణ కోరగా అనుమతులు మంజూరు చేయలేదని వారు స్పష్టం చేశారు.

## రవీంద్ర నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం

భారీ నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘన
జీవీఎంసీ ఆదాయానికి గండి




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 21:** జీవీఎంసీ జోన్ 2 పరిధి సచివాలయం19భారీ భవన నిర్మాణంలో నిబంధనలు పాటించడం లేదని,బహుళ అంతస్తు అనాధికార నిర్మాణంపై స్థానిక ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాభావం రహదారులన్నీ కాంక్రీట్ నిర్మాణాలే భూమిలోకి నీరు ఇంకక వందల అడుగుల లోతులలో బోర్ వెల్స్ వేసినా నీటి నిల్వలు లేక అడుగంటి త్రాగునీటికి కూడా ఇబ్బంది పడుతున్నా సమీప ప్రాంతాలలో నిర్మాణాలు భారీగా జరుగుతున్న అధికారులు నిమ్మకున్నారని, భారీ భవన నిర్మాణాలు చేపడుతున్న వారికి నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని ప్రజల సమస్యలు పట్టని నాయకులు నిర్మాణదారులకు కొమ్ము కాస్తున్నారని,నిర్మిస్తున్న నిర్మాణంపై అధికారులు చర్యలు చేపట్టి అనుమతులు పొందిన అంతవరకే నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. బహుళ అంతస్తు నిర్మాణాలపై స్థానిక ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణదారులపై చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్..



**గుమ్మలక్ష్మీపురం జులై 21.పెన్ పవర్.**కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు తోయక జగదీశ్వరి.కురుపాం గ్రామానికి చెందిన నందిస శ్రీదేవి అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నందిస శ్రీదేవి కి 53,836/- రూపాయల ఆర్థిక సహాయం అందేలా కృషిచేసి, సోమవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కును ప్రభుత్వ విప్%ు%కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అందజేశారు.

కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి,గుమ్మలక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అడ్డాకుల నరేష్,నాయకులు సుకేష్ చంద్ర పండా,ప్రసాదరావు, మౌళి,తదితరులు పాల్గొన్నారు.

# మెనూ పక్కాగా అమలయ్యేలా చూడండి..

- వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో వెలుగు చూస్తున్న మెనూ లోపం
- నిరంతర పర్యవేక్షణ పెంచండిలి
- విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం లను నియమించాలి..
- దోమతెరలు, తాగునీరు, మరుగుదొడ్లు, కిటికీలకు మెస్ లు తదితర వసతులు కల్పించాలి
- విద్యార్థుల మరణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులులి



**కురుపాం /పార్వతీపురం: పెన్ పవర్,జులై -21,** పార్వతీపురం మన్యం జిల్లాలోని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలయ్యేలా చూడాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, జిల్లా నాయకులు కోలా కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవతో వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాక్షాత్తు మంత్రి, ఎమ్మెల్యే పరిశీలనలో వసతి గృహాలలో మెనూ సక్రమంగా అమలు కాలేదని రుజువైందన్నారు. కాబట్టి తక్షణమే ఆయా విద్యాసంస్థల్లో మెనూ సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. మెనూ అమలు కాకపోతే విద్యార్థులు రక్తహీనతకు లోనై అనారోగ్యం పాలవుతారన్నారు. జిల్లాలోని తక్షణమే అన్ని విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజన పథకంతో పాటు వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనికోసం నిరంతర పర్యవేక్షణ పెంచాలన్నారు. రోగాలు సీజన్లో విద్యార్థులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, దోమలు, మరుగుదొడ్లు, ప్రహరీ ఏర్పాటు, కిటికీలకు మెస్ లు ఏర్పాటు తదితరవి చేయాలన్నారు. ఎందుకంటే పాఠశాలల్లోకి పాములు వచ్చి విద్యార్థులను కాటు వేసే సంఘటనలు ఉన్నాయన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం లను నియమించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది ఇప్పటికే ఇద్దరు విద్యార్థులు మృతి చెందటం బాధాకరమన్నారు. ఇకపై విద్యార్థులు మృత్యువాత పడకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేస్తారు. దీనికి స్పందించిన ఐటీడీఏ పీవో డిడి ట్రైబల్ వెల్ఫేర్ కు పలు ఆదేశాలు జారీ చేశారు.

# జర్రెల పంచాయతీలో పీ-4 గ్రామసభ నిర్వహణ

- నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సచివాలయం సిబ్బందికి సన్మానం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 21:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని జర్రెల పంచాయతీలో సోమవారం ప్రభుత్వం ఆదేశాల మేరకు పీ-4 గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ సర్పంచ్ నాగరాజు, గ్రామ సచివాలయ సెక్రటరీ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామసభలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి మాట్లాడుతూ, "పేదరికం లేని సమాజం సాధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఈ దిశగా చేపట్టిన పీ-4 కార్యక్రమం 'జిరో పావర్టీ %-% బంగారు కుటుంబం' లక్ష్యంగా పనిచేస్తోంది," అని తెలిపారు. పీ-4 అంటే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్‌తో అభివృద్ధిని సాధించే కార్యక్రమమని పేర్కొన్నారు. "ఇది డబ్బులు ఇచ్చే కార్యక్రమం కాదు, ప్రజల భాగస్వామ్యంతో సుస్థిర అభివృద్ధి సాధించాలన్న దిశగా ముందుకెళ్తోంది," అని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ సచివాలయం కొత్త సిబ్బందికి దుస్సాలువులతో సన్మానం చేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పి. కొండబాబు, కూటమి నాయకులు పెసా సభ్యులు అశోక్, రాజారావు, బుజ్జిబాబు, బాబురావు, రామచంద్రరావు, మత్యరాజు, రంగారావు,విఆర్పి రాజేశ్వరి, వార్డు సభ్యులు వెంకట రమణ, నూకలమ్మ, వైసీపీ నాయకులు స్వామినాథం, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకు అందుబాటు ధరల్లో నాణ్యమైన సరుకులు





- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్ , జూలై 21 :** జిల్లాలోని గిరిజన, మారుమూల గ్రామ ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన సరుకులను అందించేందుకు గిరిబజార్ వాహనాలను అందుబాటులోకి తెచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ వాహనాలు నాణ్యమైన సరుకులను విక్రయించడంతో పాటు ఖాళీ సమయాల్లో డిజిటల్ స్క్రీన్ల ద్వారా వివిధ అంశాలపై అవగాహన కల్పించి ప్రజలను చైతన్యపరచనున్నట్లు తెలిపారు.

సి.యస్.ఆర్ నిధులతో రూపొందించిన గిరిచైతన్య వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని గిరి బజార్లను ప్రారంభించి, పచ్చ జెండా ఊపి గిరి చైతన్య వాహనాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు రెండు గిరి బజార్ వాహనాలను ప్రారంభించుకోవడం జరిగిందని, వీటిని పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ వాహనాలను పార్వతీపురం జిల్లా మహిళా సమాఖ్య నిర్వహిస్తారని అన్నారు. ఇవి జిల్లాలో నిర్దేశించిన రూట్ మ్యాప్ ప్రకారం, ముఖ్యంగా గిరిజన సంతలు, మారుమూల గ్రామాలను కలుపుకుంటూ సంచరిస్తాయని తెలిపారు. ఈ వాహనాలలో ప్రముఖ కంపెనీల వస్తువులు, నిత్యావసర సరుకులు, వస్త్రాలు, ఫ్యాన్సీ సామాన్లు మొదలైనవి అందుబాటు ధరలలో లభిస్తాయని పేర్కొన్నారు. గిరిజన, మారుమూల గ్రామాల్లోని ప్రజలు నాసిరకం వస్తువుల కొనుగోలు చేసి మోసపోకుండా, నాణ్యమైన వస్తువులను అందించాలనే ఉద్దేశ్యంతో వీటిని ప్రారంభించినట్లు చెప్పారు. కావున అందరూ వీటిని వినియోగించు కోవాలని, ముఖ్యంగా గిరిజన, మారుమూల ప్రాంత ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ బజర్ల నిర్వహణకు ముందుకు వచ్చిన జిల్లా సమాఖ్యకు కలెక్టర్ అభినందలు తెలిపారు. ముందుగా గిరిబజార్ వాహనాల్లోని వస్తువులను ఆసక్తితో తిలకించిన ఆయన మొదటి కొనుగోలు చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు యం.సుధారాణి. ఐ.టి.డి.ఎ పథక నిర్వహణాధికారి, డి.పి.యం.లు., జిల్లా సమాఖ్య అధ్యక్షులు, కోశాధికారి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుచ్చరపాలెం గ్రామంలో డస్ట్‌బిన్‌ల పంపిణీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 21:** గ్రామ శుభ్రతను మెరుగుపరచే ఉద్దేశ్యంతో రింతాడ పంచాయతీ పరిధిలోని దుచ్చరపాలెం గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త కోసం ప్రత్యేక డస్ట్‌బిన్‌లను గ్రామస్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి మరియు పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాగిన పుష్పకుమారి, వైస్ సర్పంచ్ మడపల సోమేష్, వార్డ్ మెంబర్ జోగి పడాల్, పీసా కమిటీ అధ్యక్షుడు భీమేశ్వర పడాల్, రైతులు మరియు గ్రామస్తులు సుమారుగా పాల్గొన్నారు.గ్రామ శుభ్రతపై అవగాహన కల్పిస్తూ, చెత్తను వేరు వేరు చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ డస్ట్‌బిన్‌ల వినియోగం ద్వారా గ్రామం మరింత పరిశుభ్రంగా మారే అవకాశముందని సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి తెలిపారు.గ్రామస్తులు ఈ చర్యను హర్షంగా స్వాగతించారు.

# చీడిపల్లిలో "నాడు-నేడు" భవన నిర్మాణం అర్ధాంతరంగా నిలిచింది

- ప్రభుత్వం స్పందించి నిర్మాణాలు చేపట్టాలని సర్పంచ్ ముత్యాలమ్మ డిమాండ్

**స్టాఫ్ రిపోర్టర్,కొయ్యూరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలోని అత్యంత మారుమూల ప్రాంతమైన బూదరాళ్ల పంచాయితీ పరిధిలోని చీడిపల్లి గ్రామంలో నాడు-నేడు పథకం కింద మంజూరైన ప్రి-ప్రైమరీ స్కూల్ భవన నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సుమారు 100 కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక సదుపాయాలు సరిపోవడం లేదని వారు తెలిపారు. గ్రామంలో 26 మంది అంగన్వాడీ పిల్లలు, 4 మంది బాలింతలు, 18 మంది టి హెచ్ ఆర్ లబ్ధిదారులు, 12 మంది కిషోర బాలికలు ఉన్నారు.ఈ స్థితిలో సరైన వసతులు లేక పిల్లలు మరియు తల్లిదండ్రులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.బూదరాళ్ల పంచాయితీ పరిధిలో అన్నవరం, గరిమండ, బాలరేవుల, చీడిపల్లి గ్రామాల్లో గత ప్రభుత్వ కాలంలో నాడు-నేడు పథకం కింద పక్క భవనాలు మంజూరయ్యాయి. అయితే ఇవి కూడా పూర్తి కాకుండా గాలికొదిలేసినట్లు స్థానికులు తెలిపారు. బాలరేవుల గ్రామంలో స్థిర భవనం లేకపోవడంతో గత ఎన్నికల్లో పోలింగ్ స్టేషన్ నెం.69 ను మధ్యలో నిలిపివేసిన అంగన్వాడీ భవనంలో తాత్కాలికంగా రేకుల పైకప్పు వేసి నిర్వహించాల్సి వచ్చింది. అంతేకాకుండా పంచాయితీ పరిధిలోని



కునుకూరు, బి కొత్తవీధి, సాకులపాలెం, చౌడుపల్లి, నూకరాయితోట, ముకుడుపల్లి, కిండంగి, గొర్రెలమెట్ట, కొర్రపాడు, పిట్టలపాడు, పిడుడుగురాయి, వంతమర్రి, లోయలపాలెం, గోధుమలంక, పోకలపాలెం, కన్నవరం, బొడ్డుమామిడి, రాజులపాడు, దొడవగొయ్యి వంటి గ్రామాల్లో ప్రి ప్రైమరీ అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ మరియు వార్డ్ సభ్యుడు సంజీవ్ మాట్లాడుతూ – "చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే చీడిపల్లి సహా మిగతా గ్రామాలకు శాశ్వత భవనాలు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించాల"ని ప్రభుత్వాన్ని మరియు సంబంధిత శాఖ అధికారులను డిమాండ్ చేశారు.

# జోనల్ కమిషనర్ పబ్లిక్ గ్రీవెన్స్ కి 5 ఫిర్యాదులు





**వేపగుంట, పెన్ పవర్, జూలై 14 :** జీవీఎంసీ, జోన్ 8, (పబ్లిక్ గ్రీవెన్స్) ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 ఫిర్యాదులు వచ్చాయి. జోనల్ కమిషనర్ కె హేమావతి ఆదేశాలు మేరకు గ్రీవెన్స్ ఫిర్యాదులు నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 3, యుజిడికి 1 వచ్చాయి. ఫిర్యదులను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నేడు పాడేరులో జరగబోయే జిఓ నెంబర్ 3 పై జరగబోయే కార్యక్రమంలో అందరూ పాల్గొందాం..!

జనసేన నాయకులు.

కోటేశ్వరరావు పడాల్

**హుకుంపేట పెన్ పవర్ జూలై 21** పాడేరు గిరిజన ప్రాంత ప్రజలకు ప్రాణవాయువు ఐన జిఓ నెంబర్ 3పై గిరిజన సంక్షేమ సంచాలకులు సదా భార్గవి అధ్యకతన జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమమునకు యావత్ గిరిజన ప్రజానీకం అందరూ హాజరై తమతమ అభిప్రాయాలను తెలియజేయాలని జనసేన పార్టీ హుకుంపేట మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్ పిలుపునిచ్చారు.

గత వైస్సార్సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు జిఓ నెంబర్ 3 తీసివేస్తే కనీసం రివ్యూ పిటిషన్ కూడా వేయలేదని అయన గుర్తు చేశారు.

కాబట్టి పాడేరు ఐటిడిఏ. సభ ప్రాంగణంలో జరిగే వర్కుషాప్ ప్రోగ్రాంలో ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొని అభిప్రాయాలను నేరుగా అధికారులకు గిరిజన గళం వినిపించాలని ఆయన అన్నారు.




# ఆశా కార్యకర్తల నియామకానికి గ్రామసభలో తీర్మానం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని గూడెం కొత్త వీధి పంచాయతీకి చెందిన అగ్రహారం మరియు రింతాడ పంచాయతీకి చెందిన దుచ్చరపాలెం గ్రామాల్లో ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీకి ప్రత్యేక గ్రామ పంచాయతీ కమిటీలను ఏర్పాటు చేసి, గ్రామస్థుల తీర్మానాల ద్వారా ముగ్గురు అభ్యర్థులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం గూడెం కొత్త వీధి డాక్టర్ అచ్యుతరావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఏర్పాటైన గ్రామ సభలో ఆరోగ్య విత్తనాధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, మాజీ సర్పంచ్ సాగిన పుష్పకుమారి, వైస్ సర్పంచ్ మండపాల సోమేష్, వార్డు మెంబర్ జోగిపాడల్, హెల్త్ అసిస్టెంట్ రాజేష్, ఏఎన్ఎంలు, పీసా కమిటీ అధ్యక్షుడు భీమేశ్వర్ పడాల్, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థుల సమ్మతితో ముగ్గురు అభ్యర్థులను ఎంపిక చేసి, వారి దరఖాస్తులను జిల్లా వైద్య ఆరోగ్య అధికారులకు పంపించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం ద్వారా పారదర్శకంగా ఆశా కార్యకర్తల ఎంపిక జరిగిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశం గ్రామ ప్రజల భాగస్వామ్యం ద్వారా విజయవంతంగా నిర్వహించబడిందని అధికారులు తెలిపారు.

# దంచి కొడుతున్న వాన -గూడెం కొత్తవీధి, చింతపల్లిలో భారీ వర్షాలు





**గూడం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 21:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి, చింతపల్లి మండలాలను సోమవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షాలు దంచి కొడుతున్నాయి. సుమారు మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ప్రారంభమైన వర్షం, రాత్రివరకు కొనసాగింది. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.వర్షాల వల్ల గిరిజన ప్రాంతాల్లో చెరువులు నిండిపోవడమే కాక, ఊటలు ఏర్పడి పొలాలకు తగినంత నీరు లభిస్తోంది. ఫలితంగా రైతులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో వర్షాల కారణంగా సాగు పనులకు అనుకూల వాతావరణం ఏర్పడిందని వారు చెబుతున్నారు.ప్రస్తుతం వర్షాల తీవ్రతతో కొన్ని ప్రాంతాల్లో రహదారి అనుసంధానాలు ప్రభావితమవుతుండగా, అధికారులు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

# దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన కలెక్టర్, జేసీ





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జులై 21.** :జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జేసీ కె. మయూర్ అశోక చేతుల మీదుగా దివ్యాంగుల కు ఉపకరణాలు పంపిణీ చేశారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమం లో ఐదుగురి దివ్యాంగులకు ప్లైన్ ల్యాంగ్వేజ్ ఇన్స్టాల్ చేసిన నాలుగు టచ్ మొబైల్ ఫోన్లను, ఒక ల్యాప్ ట్యాప్ ను అందజేశారు. అభ్యున్నతి కి ఉపయోగపడేలా వాటిని సక్రమంగా విని యోగించుకోవాలని ఈ క్రమంలో కలెక్టర్ సూచించారు. డీఆర్వో భవానీ శంకర్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కవిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.జీవన ఎరువుల ఆవశ్యకతను తెలుపుతూ పోస్టర్ ఆవిష్కరణచీడ పురుగుల నుంచి పంటను కాపాడేందుకు దోహదపడే జీవన ఎరువుల ఆవశ్యకతను తెలుపుతూ వ్యవసాయ శాఖ రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ క్రమంలో పలువు రు రైతులకు సంబంధిత బయో ఫెర్టిలైజర్స్ ఎరువులతో కూడిన బాటిళ్లను అందజేశారు. వినియోగం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. జేసీ కె. మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 35 ఫిర్యాదులు స్వీకరణ

- సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలకు ఆదేశాలు





**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 21 :** ప్రతి సోమవారం అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల వేదికలో ఈ రోజు మొత్తం 35 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. ఆస్తి సంబంధిత వివాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత సంఘటనలు వంటి వివిధ అంశాలపై ప్రజలు ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు స్వయంగా పాల్గొని, ప్రజల నుంచి ప్రత్యక్షంగా ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును సానుకూలంగా విని, సంబంధిత అధికారులకు తక్షణమే దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిశీలించి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరుగుతూ ఉండేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. జిల్లా పోలీసుశాఖ ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో తీసుకొని, పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను పోలీస్ వద్ద వ్యక్తపరిచి సహకరించవలసిందిగా కోరుతున్నారు.

## జీవీఎంసీ జోన్-2 పీజీఆర్ఎస్ కు 15 ఫిర్యాదులు

- ఫిర్యాదులకు వెంటనే పరిష్కార మార్గం చూపాలి
- జీవీఎంసీ జోన్ -2 కమిషనర్ కె.కనకమహాలక్ష్మి



**బిమిలి, పెన్ పవర్, జులై 21** :కూటమి ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా ప్రతీ సోమవారం నాడు నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక కార్యక్రమం (పీజీఆర్ఎ స్)ను మధురవాడ జీవీఎంసీ జోన్- 2 కార్యాల యంలో జోనల్ కమీషనర్ కె.కనకమహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు మొత్తం15 పీజీఆర్ఎస్ ఫిర్యాదులు(వినతులు) స్వీక రించారు అందులో పట్టణ ప్రణాళికా విభాగానికి 03, ఈఈ (వర్క్స్) విభాగానికి 02, నీటిసరఫరా విభాగానికి 03, ప్రజరోగ్య విభాగానికి 01,విద్యు త్ విభాగానికి 01, రెవిన్యూ విభాగానికి 00, యు.సి.డి.-0, యు.జి.డి-4, సూపరింటెం డెంట్:1వినతులు అందాయి వీటిపై తదు పరి చర్యల నిమిత్తం సదరు విభాగాలకు చేరవేశారు ఈ కార్యక్రమంలో జోన్ ఈ.ఈ. శాంతిరాజు, ఏసిపి. తిరుపతి రావు ఇతర విభాగాల అధికారులు తదితరులు హాజరయ్యారు.

## జీవో నెం.3పై కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుంది

రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 21:** గిరిజనుల మనోభావాలను గౌరవిస్తూ ఇప్పటికే రద్దు అయిన జీవో నెం.3పై కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్ర గిరిజన సహకార అభివృద్ధి కార్పొరేషన్ (జీసీసీ) చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. పాడేరు కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో టీడీపీ ప్రభుత్వమే కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. 2019కి ముందు జీవో నెం.275ను అమలులోకి తీసుకువచ్చినదీ, అనంతరం గిరిజన నిరుద్యోగుల కొరకు జీవో నెం.3ను ప్రవేశపెట్టిన ఘనత కూడా టీడీపీదేనని పేర్కొన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జీవో నెం.3పై సుప్రీంకోర్టులో కూడా సమర్థంగా పోరాడలేకపోయిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.ఇదే సమయంలో గిరిజనుల అభిప్రాయాలను గౌరవిస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జీవోపై వర్క్‌షాప్ నిర్వహించి, వారి అభిప్రాయాలను ఆమోదిస్తుందని తెలిపారు. తుది నిర్ణయం కూడా గిరిజనుల మేలు దృష్టిలో ఉంచుకునే తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలాసి శశిభూషణం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ త్రినాధ్, మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్, టీడీపీ నాయకులు బుక్క జగదీశ్, కిల్లో లైకోన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్ ఎస్ఐ అప్పలనాయుడు







**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 21 :** శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామని గోపాలపట్నం సబ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు అన్నారు. సోమవారం ఉదయం వెంకటాపురం గ్రామం, గొల్లవీధిలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో జీవీఎంసీ 92వ వార్డు, గొల్లవీధిలో బెల్ట్ షాపుపై రైడ్ చేసి, ఆరు కోటర్ బాటిల్ మరియు రెండు ఆఫ్ బాటిల్స్ మొత్తం ఎనిమిది బాటిల్స్ ను సీజ్ చేసి, మద్యం అక్రమంగా అమ్ముతున్న ఊరుకోటి పైడ్రాజు అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా సరైన రికార్డులు లేని ఆరు మోటార్ సైకిల్ ను సీజ్ చేశారు. అంతేకాకుండా సైబర్ మోసాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల నివారణ అందరి బాధ్యతని, యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. వీధుల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## బాజీ జంక్షన్ సంతలో బోర్వెల్ కు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ బొమ్మిడి





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 21 :** జీవీఎంసీ 90 వ వార్డు, బాజీజంక్షన్ సంతలో ఎప్పటినుంచో వర్తకులు నీటి సదుపాయం కోసం ఒక బోరు వేయమని కోరగా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సూచన మేరకు జీవీఎంసీ నిధులతో బోరుకి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ శంకుస్థాపన చేశారు. అడిగిన వెంటనే బోరుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే గణబాబుకి మరియు కార్పొరేటర్ బొమ్మిడి రమణకి ధన్యవాదములు తెలియజేశారు. బోర్వెల్ శంకుస్థాపన చేసిన సందర్భంగా వారి సంతోషాన్ని హర్షద్వానాలతో కృతజ్ఞతలు తెలియజేసారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పనులలో జాప్యం లేకుండా చక చక జరుగుతున్నా పనులని వారు ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ విభాగం డిఇ వీరయ్య,గోవింద్, వార్డ్ ప్రెసిడెంట్ శరగడం అరుణ్, వర్తకసంగం అధ్యక్షులు రమణ, బొమ్మిడి రాజు, శ్రీనుపట్నాక్, నమ్మి రవి పాల్గొన్నారు.

## పి4 గ్రామసభలో పాల్గొన్న ఎంపీపీ బోయిన కుమారి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 21:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం మొండిగడ్డ సచివాలయంలో నిర్వహించిన పి4 గ్రామసభలో జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజల మధ్య అసమానత్వాన్ని తొలగించేందుకు విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక మరియు ఆర్థిక రంగాలలో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పి4 కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పేదలను గుర్తించి వారికి అన్ని రంగాలలో అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు పి4 సర్వే నిర్వహించబడుతోందని ఆమె చెప్పారు. పంచాయితీలో అట్టడుగు స్థాయిలో ఉన్న నిరుపేదలను బంగారు కుటుంబాలుగా మార్చేందుకు దత్తత తీసుకుంటుందని, అందుకు గ్రామస్థులంతా సహకరించాలని ఆమె కోరారు.గ్రామసభలో పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు హరిబాబు, కూటమి నేతలు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పంచకర్లకు కృతజ్ఞతలు తెలిపిన పెందుర్తి పిఎసి చైర్మన్





**పెందుర్తి, పెన్ పవర్, జూలై 21 :** జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబుకి పెందుర్తి పిఏసి చైర్మన్ అయితే సింహాచలం నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. పెందుర్తి నియోజకవర్గం, సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబుని పెందుర్తి పిఏసి నూతన చైర్మన్ గా నియమితులైన అయితే సింహాచలం నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరితోపాటు పీఏసీ డైరెక్టర్ ఉగ్గున అచ్చిబాబు, కొరుపోలు రాము నాయుడు, గొర్రెపల్లి సోమనాయుడు, గొల్లవిల్లి రమణ, గండి భూషణ్ రావు, నేటిపల్లి మహేష్, సాలాపు అప్పారావు,ఆర్ఎస్ నాయుడు, సింగపల్లి బత్తిమాల, కాగితం ఎర్రబాబు, గొరపిల్లి సత్యారావు, పెర్రీ శివ, మడక బంగార్రాజు, పెందుర్తి మండలం ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదంశాత్తు వెన్నుపూస విరిగి మంచాన పడిన

రమణ వైద్యానికి వాసుపల్లి రూ.10000 చేయుత



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 21 :**39 వ వార్డులో కార్యకర్త బంధువు రామోలు రమణ వైద్యానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ రూ. 10000 మెడికల్ ఖర్చుకు చేయూత అందించారు. 39వ వార్డు అధ్యక్షుడు ముజీబ్ ఖాన్ ద్వారా విషయం తెలుసుకొని సోమవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి సొంత నిధు లతో రూ.10,000/- అందజేశారు. ప్రమాదంశా త్తు వెన్నుపూస విరిగి మంచాన పడిన రమణకి సాయం అందించి వాసుపల్లి ధైర్యం చెప్పారు. మెడికల్ పరంగా ఏ సాయం కావాలన్నా తనకు కాల్ చేస్తే అందుబాటులో ఉంటానని వెల్లడిం చారు. కూటమి లో ఇటువంటి పేదలు ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాసుపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న రావాలి రాష్ట్రంలో మార్పు మళ్ళీ మొదలు అవ్వాలని ఆకాంక్షించారు. ఇప్పటికే విసుక్కు పోయిన ప్రజలు చంద్రబాబు చేష్టలకు చి కొడుతున్న ఏమాత్రం సిగ్గు లేకుండా మళ్లీ అదే మోసాలతో ప్రజలను వంచన చేస్తున్నారని వాసుపల్లి ధ్వజమెత్తారు.

ఈ కార్యక్రమంలో, 39వ వార్డ్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్, సౌత్ ముస్లిం మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ మహమ్మద్ యాసిన్ (బాబ్జి ), సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్, మాధురి, గంగళ్ల రాంరాజు, సలీమ్,వెంకట్, సత్య, తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ చరిత్ర మొత్తం నేర పూరితం ప్రజాక్షేత్రంలో తిప్పికొట్టండి:ఎమ్మెల్యే పల్లా





**గాజువాక పెన్ పవర్ జూలై 21**నేరచరిత్ర గల్గిన వైసీపీని ప్రజాక్షేత్రంలో తిప్పికొట్టాలని ఎమ్మెల్యే,తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 74 వ వార్డు,దయాల్ నగర్ లో ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనపై ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ వైసీపీ విధానం అంతా దోచుకోవడం,దాచుకోవడమేనని అందుకే ఆ పార్టీకి ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అందిస్తుంటే ఓర్వలేని వైసీపీ నేతలు చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.గత ఐదేళ్లలో రాష్ట్రానికి చేసిందేమిటో చెప్పాలని వైసీపీ నేతలను ప్రజలంతా నిలదీయాలని కోరారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు,వార్డు అధ్యక్ష,కార్యదర్శులు వియ్యపు కొండబాబు,దువ్వి శ్రీనివాస్,నమ్మి సింహాద్రి,గోమాడ వాసు,జాజుల గంగరాజు,సింగూరు అనంత్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ స్వామివారి తులసీ దళార్చన





**సింహాచలం, పెన్ పవర్, జూలై 21 :** నమో నరసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం, శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానంలో వైభవంగా శ్రీ స్వామివారి తులసీ దళార్చన జరిగింది. ఆలయ వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు తులసి దళాలతో అత్యంత వైభవంగా తులసీదళార్చన నిర్వహించారు. తులసీ దళార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణమండపములో వేదికపై అధీష్టింప జేసి, వేద మంత్రాలు, నాధస్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామివారి తులసీ దళార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 21 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# రైల్వే స్టేషన్ నుండి తాడిచెట్లపాలెం వరకు విస్తృత పర్యటన

### రైల్వే స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జులై 21:**రైల్వే స్టేషన్ పరిసరాలలో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ రైల్వే, జీవీఎంసీ ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ 41వ వార్డు పరిధిలోని రైల్వే స్టేషన్ నుండి తాడిచెట్లపాలెం వరకు విస్తృత పర్యటన చేసారు.జీవీఎంసీ కమిషనర్ రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఎదురుగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను రోజు ఎన్ని గంటలు విధులకు వస్తారని ఆరా తీస్తూ, తొలగించిన వ్యర్థాలను క్లాప్ వాహనం ద్వారా ఎన్ని పర్యాయాలు తరలిస్తారని అడిగి తెలుసుకున్నారు. రైల్వే స్టేషన్ జనరల్ టికెట్ కౌంటర్ పరిసర ప్రాంతాలైన కార్ పార్కింగ్, విఐపి కార్ పార్కింగ్, ఆటో స్టాండ్ పార్కింగ్ తదితర ప్రాంతాలలో రైల్వే స్టేషన్ పర్యవేక్షకులు జిసి నాయక్, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ కె.రామకృ ష్ణతో కలిసి పరిసరాలను పరిశీలించారు. రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఉన్న దుకాణాల వద్ద, పరిసర ప్రాంతాలలో అధికంగా వ్యర్థాలు అస్తవ్యస్తంగా ఉండడం గమనించి నిత్యం రైల్వే స్టేషన్ కు వేలాదిగా ప్రయాణికులు వస్తారని వారి సౌక ర్యార్థం రైల్వే స్టేషన్ పరిసరాలలో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని, ఆటో స్టాండ్ వద్ద వ్యర్థాలు తొలగించనందున రైల్వే హెల్త్ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రైల్వే యాజమాన్యానికి నోటీసులు జారీ చేయాలని జోనల్ కమిషనర్ రామును ఆదేశించారు. ప్రయాణికులు వెళ్లే మార్గంలోనూ, స్టేషన్లో ఉన్న దుకాణాల వద్ద డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసి రైల్వే ప్రయాణికులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా మైక్ అనౌన్స్మెంట్ తో పాటు పరిసరాల పరిశుభ్రత పై అవగాహనతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని రైల్వే పరివేక్షకులకు కమిషనర్ సూచించారు. రైల్వే స్టేషన్ పరిసరాలు లో సీజనల్ వ్యాధులైన మలేరియా ,డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకుంటున్న చర్యలు పై జీవీఎంసీ శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆరా తీస్తూ, ఈ ప్రాంతంలో ఫాగింగ్, స్ప్రేయింగ్ ఎప్పుడు నిర్వహిస్తున్నారని, ఎంతమంది కార్మికులు విధుల్లో ఉన్నారని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం లోటస్ ఇంటర్నేషనల్ నిర్వహిస్తున్న సమీప ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి నిత్యం ఎంతమంది మరుగుదొడ్లు వినియోగించుకుంటున్నారని, ఎంత పైకం వసూలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నిత్యం ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి నిర్వహణ లోపం లేకుండా చూడవలసిన బాధ్యత శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ కార్యదర్శిల పైనే ఉందని పేర్కొన్నారు. వార్డులో పారిశుద్ధ్య పనులు నిర్వహణలో అలసత్వం వహించకుండా వ్యర్థాలు తొలగింపు ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి చారించాలని సహాయ వైద్యాధికా రి కృష్ణంరాజును ఆదేశించారు. రైల్వే స్టేషన్ రోడ్డులో అస్తవ్యస్తంగా ఉన్న బడ్డీలు, టిఫిన్ సెంటర్లను ప్రణాళిక బద్ధంగా వ్యాపారాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన నివేదిక అందించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్ రోడ్ లోని సెంట్రల్ మీడియన్ లో పచ్చదనం నిర్వహణ లోపాన్ని గమనించి హార్టికల్చర్ అధికారి వెంకటరమణ కు నోటీసులు జారీ చేయాలని జోనల్ కమీషనర్ కు కమిషనర్ ఆదేశించారు. రైల్వే స్టేషన్ రోడ్డు ను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా స్ప్రేయింగ్, ఫాగింగ్ వారంలో మూడుసార్లు చేయించాలని అలాగే రైల్వే స్టేషన్ నుండి రావలసిన 15 కోట్ల రూపాయల ఆస్తి పన్ను బకాయిలపై ఆరా తీస్తూ, వెంటనే రైల్వే అధికారులకు నోటీసులు ఇచ్చి పన్ను వసూలు పై దృష్టి సారించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. తాటిచెట్ల పాలెం హైవే దగ్గర నుండి రైల్వే స్టేషన్ జంక్షన్ వరకు సెంట్రల్ మీడియన్ అభివృద్ధి పరచి, పచ్చదనం పెంపొందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అదే ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపు లా చెట్ల మొదళ్లలో గ్రిల్స్ ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాలని, సెంటర్ మీడియన్ లను నిర్వహణ విధులలో సచివాలయ ఎమినిటీ కార్యదర్శులను భాగస్వామ్యం చేసి విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కార్య నిర్వాహక ఇంజనీర్ దిలీప్ ను ఆదేశిం చారు. రోడ్ల మధ్యలో హోర్డింగులు ఉన్న పోల్స్ తుప్పు పట్టకుండా అందంగా పెయింటింగ్ వేసేలా సంబంధిత ఏజెన్సీలకు తెలియజేయా లని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ను ఆదేశించారు.

ఈ పర్యటనలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, సహాయకి ఇంజనీరు పళని కుమార్, ఆర్టికల్చర్ ఆఫీసర్ అర్చన, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్, వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నిక




● నోటిఫికేషన్ జారీ చేసిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 21 :**మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నిక ఆగస్టు 6, 2025న నిర్వహించ డం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ప్రస్తుతం ఉన్న పదిమంది స్థాయి సంఘం కాల పరిమితి పూర్తి ముగియనున్నందు న, తదుపరి నూతనంగా పదిమంది స్థాయి సంఘ సభ్యులను ఎన్నుకునేందుకు తేదీ 21.07.2025న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడమైనదని కమిషనర్ తెలిపారు. ఈ నోటిఫికేషను జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోనూ అన్ని జోనల్ కార్యాలయంలోనూ నోటీస్ బోర్డులలో ఓటర్ల జాబితా మరియు ఎలక్షన్ నోటీస్ ను ప్రచురించడమైనదని తెలిపారు. నామినేషన్ పత్రములను జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల కార్యదర్శి విభాగం పని వేళలలో పొందవచ్చునని తెలిపారు. తేదీ 21.07.2025 నుండి 29.07.2025 వరకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని అదనపు కమిషనర్ (జనరల్) కార్యాలయము నందు నామినేషన్లు స్వీకరించబడునని తెలిపారు. తేదీ 29.07.202 5 సాయంత్రం 5 గంటల వరకు మొత్తం అందిన నామినేషన్ల జాబితాను ప్రచురించబడుతుంద ని, తేదీ 30.07.2025 ఉదయం 11 గంటల నుండి నామినేషన్ స్క్రూట్నీని చేసిన పిదప అదే రోజు అర్హత గల ప్రామాణికమైన అర్హత కలిగియున్ననామినేషన్ల జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. తేదీ 02.08.2025 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహారణకు తుది గడువు ఉంటుందని, అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని తెలిపారు. తేదీ 06.08.2025 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నందు గల సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియ మరియు ఓట్ల లెక్కింపు జరుపబడున ని, అదే రోజు ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తామ ని కమిషనర్ తెలిపారు.

## భారీ వర్షానికి కుమ్మరపల్లిలో కూలిన ఇల్లు

● వెంటనే స్పందించిన జనసేన నాయకుడు





**గూడెం కొత్త వీధి మండలం, జూలై 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని కుమ్మరపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం నుంచి కురిసిన భారీ వర్షానికి పాంగి చిరంజీవి నివసిస్తున్న ఇల్లు గోడలు కూలిపోవడం జరిగింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు గానీ ఆ కుటుంబం తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే సంకాడ పంచాయతీ జనసేన అధ్యక్షులు ఊలం ఈశ్వర్ రావు స్పందించి సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రావు మాట్లాడుతూ, “ప్రజల సమస్యలు తెలిసిన వెంటనే స్పందించడం జనసేన పార్టీ యొక్క బాధ్యత. ప్రభుత్వం తరపున వెంటనే సాయం అందేలా చూస్తాం,” అని చెప్పారు.ప్రస్తుత వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# కాలేజీ యాజమాన్యం అదనపు ఫీజులను తగ్గించాలని

**సాంకేతిక ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్.ఎఫ్.ఐ ధర్నా.**

**11 మంది విద్యార్థి నాయకులను అరెస్టు చేసిన పిఎం పాలెం పోలీసులు.**





**బిమిలి, పెన్ పవర్, జులై 21 :**భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాంకేతిక ఇంజినీరిం గ్ కాలేజీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాల ని కాలేజీ యాజమాన్యం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాలేజీ వద్ద ధర్నా చేయడం జరిగింది. గురువారం కాలేజీ విద్యార్థులు కాలేజీ యాజమాన్యం విద్యార్థులపై విధించిన అదనపు ఫీజులను తగ్గించాలని, కాండినేషన్ పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి 12 వేలు వసూలు చేయడాన్ని రద్దు చేయాలని, నూతనంగా పెంచిన 20 వేల రూపాయల కాలేజీ బస్సు ఫీజులను తగ్గించాలని, కాలేజీ సీనియర్ విద్యార్థులతో తరగతులు చెప్పించడాన్ని ఆపి అధ్యాపకులను నియమించాలని, బిల్డింగ్ ఫీజు, వివిధ రకాల ఫైన్ ఫీజులను రద్దు చేయాలని, ల్యాబ్ పరికరాలు ఏర్పాటు చెయ్యాలని మరియు మార్పు చేసిన కాలేజీ టైమింగ్స్ ను విద్యార్థులందరికీ అనువుగా మార్చాలని ఆందోళన చేయడం జరిగింది. యాజమాన్యం సమస్యలు చర్చించి సోమవారం నాటికి పరిష్కారం చేస్తామని చెప్పి తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని జిల్లా కమిటీగా ఖండిస్తున్నా మని జిల్లా కార్యదర్శి ఎల్.జె నాయుడు తెలియజేశారు. పోలీసులను ఉపయోగించి ఆందోళన చేస్తున్న విద్యార్థులను బెదిరించి భయభ్రాంతులకు గురి చేసిందని, నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు పిడి గుద్దులతో దాడి చేయడాన్ని ఖండించారు. తక్షణమే కాలేజీ యాజమాన్యం సానుకూలంగా స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరిం చాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి. అజయ్, జిల్లా ఉపాధ్యక్షులు మౌనిక, ఎం. శశి, నిఖిల్, కూసుమంజలి, నరేష్, సూర్య కిరణ్, ప్రగతి, భరత్ మరియు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు దాపాలుగా ఇచ్చిన వినతులు బుట్టదాఖలయ్యాయని

- కే 1,కే 2 కాలనీ ప్రధాన రహదారిలో అడ్డంకులు తొలగించాలి




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 21:** కే1,కే2 కాలనీకి వెళ్తున్న ప్రధాన రహదారిలో వేసిన రహదారిని తొలగించాలని మధురవాడ కే1 కే2 కాలనీ ప్రజలు సోమవారం జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా ఆందోళన చేపట్టారు గతం లోకి వెళ్తే రైల్వేస్టేషన్ స్టేషన్ సమీపంలో సేవనగర్ వాసుల ను పునర్వసితలో భాగంగా 2011 సంవత్సరము బక్కని పాలెంలో అప్పటి ప్రభుత్వం కాలనీ నిర్మించి ఇచ్చింది అప్పటి నుండి ఈ కాలనీ వాసులకు కొంత ప్రైవేట్ భూభాగం మీదుగా మధురవాడ ప్రధాన రహదారికి తాత్కాలికంగా రాకపోకలు సాగిస్తున్నారు ఆ స్థల యజమాని రోడ్డు స్థలం 42 సెంట్ల భూమిని మాస్టర్ ప్లాన్ విస్తరణలో భాగంగా 2017 లో అప్పటి జీవీఎంసీ కమీషనర్ గా యున్న రామా ఆంజనేయులకి దరఖాస్తు చేసుకున్నారు అది అమలు కాక పోవటంతో స్థల యజమాని కోర్టు మెట్లుఎక్కి శాశ్వత ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నట్లు చెబు తున్నారు టీడీఆర్ కోసం కలెక్టర్,కమీషనర్ వరకూ అధికారులు క్లియర్ చేసినప్పటికి ట్రాన్సఫర్బెల్ రైట్స్ ఇంతవరకు స్థల యజమాని కి అందకపోవటంతో రెండు రోజులు క్రితం స్థల యజమాని తన స్థల రహదారిలో స్తంబాలు పాతారు కొంత స్థలం ద్విచక్ర,త్రిచక్ర వాహనాలకి దారి ఇచ్చినా బస్సులుకు వెళ్లే దారిలేక కాలనీ కు రాకపోకలు ఆగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు కాలనీ ప్రజలు జీవీఎంసీ జోన్ 2 ఎదురుగ అడ్డంకులు తొలగించి రాకపోకలు పుంరుద్ధించమని ఆందోళన చేపట్టి జోనల్ కమీషనర్ కి వినతి పత్రం సమర్పించారు తమ సమస్యపై తక్షణ హామీ లేనిదే ఆందోళన విరమించేది లేదని అక్కడే కూర్చున్నారు ఈ ఆందోళనకి నాయకత్వం వహిస్తున్న మధురవా డ సీఐటీయూ సెక్రటరీ రాజ కుమార్ మాట్లాడు తూ కోర్టు ఉత్తర్వులు సదరు స్థలం యజమానికి పూర్తి హక్కులు ఉన్నాయని తీర్పు ఇచ్చిన దృష్ట్యా రహదారి రాకపోకలు జరుగకుండా నిరోధిస్తున్నాడని అన్నారు గత కొన్ని నెలలుగా ఇదే సమస్య పై పలు దాపాలుగా ఇచ్చిన వినతులు బుట్టదాఖలయ్యాయని అన్నారు ఇప్పటికైనా సమస్య తీర్చాలంటూ అంత వరకూ కదిలేది లేదంటూ జోనల్ కార్యాలయం ప్రాంగణంలో బాధితులు ధర్నాలో కూర్చున్నారు.

## ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ

- సేవ చేసిన లాలం భాస్కరరావు
- ప్రజల మనిషి లాలం భాస్కరరావు
- సంస్మరణ సభలో భీమిలి ఎమ్మెల్యే గంటా





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం,జులై 21:** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేసిన లాలం భాస్కరరావు పేరు మీద వచ్చే మూడేళ్లలో స్థానికంగా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మించాలన్న కుటుంబ ఆశయం ప్రశంసనీయమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రాంబిల్లి మండలం లాలం కోడూరులో సోమవారం నిర్వహించిన భాస్కరరావు ద్వితీయ వర్ధంతి సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ప్రకాశం జిల్లా నుంచి వచ్చిన తాను 1999లో అనకాపల్లి ఎంపీగా పోటీ చేసినప్పుడు స్థానికేతరుడినని ప్రత్యర్థులు ప్రచారం ప్రారంభించగా, భాస్కరరా వు లాలం కోడూరు గ్రామం తరపున దత్తత తీసుకోవడం ద్వారా రాజకీయాల్లో తనకు స్థానికత కల్పించారని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన భాస్కరరావు ఆశయ సాధనకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ భాస్కరరావు ఈ ప్రాంతాన్ని తెలుగుదేశం పార్టీకి కంచు కోటగా నిలబెట్టార న్నారు. యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ భాస్కరరావు రాజకీయంగా తననెంతో ప్రోత్సహించారని తెలిపారు. ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మల్లు నాయుడు, డాక్టర్ ఎస్.నరేష్ మాట్లాడుతూ భాస్కరరావు పేద వర్గాలకు అందించిన సేవలను ప్రస్తుతించారు. పలువురు డాక్టర్లను ఈ సందర్భంగా సత్కరిం చారు. జిల్లా పరిషత మాజీ చైర్ పర్సన్ లాలం భవానీ తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం.







- కూటమి ప్రభుత్వ పాలనలో మోసాలు, అరాచకాలే.
- అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం.
- ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర.
- పాడేరు మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 21.** బాబు ష్యూరిటీ -మోసం గ్యారెంటీ కార్యక్రమం ముంచంగిపుట్టు మండలంలో వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అరకు నియోజకవర్గ శాసనసభ్యులు రేగం మత్స్యలింగం, ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ సహా ఎన్నికల హామీలు అమలు పై కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని దుయ్యబట్టారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అని, హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వ అసమర్ధత పాలన వైఫల్యం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసిపి నేతలను, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసే కుట్రలు పన్నుతున్నారని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. తనపై కూడా కేసులు నమోదు చేశారని, కేసులకు భయపడేది లేదని ఆమె అన్నారు. తన మీద నమ్మకంతో జిల్లా పరిషత్ చైర్మన్ గా జగనన్న నియమించారని, తన నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. ముంచంగిపుట్టు మండలంలో కొంతమంది కూటమి నాయకులు వైసిపి ప్రభుత్వంలో చేసిన పనులను కూటమి ప్రభుత్వం చేస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలకు అన్ని తెలుసని, సరైన సమయంలో సరైన గుణపాఠం చెబుతారని తెలిపారు. బీడిచంపా గ్రామంలో కూటమి నాయకులు రహదారి నిర్మించినట్లు గొప్పలు చెప్పుకున్నారని, వాస్తవంగా ఆ గ్రామంలో రహదారి నిర్మించింది తమ ప్రభుత్వమే అని తెలిపారు. 2029 సంవత్సరంలో మరల వైసిపి ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రజలకు మేలు జరుగుతుందని, అప్పటివరకు కార్యకర్తలు నాయకులు కష్టపడి పార్టీ కొరకు పని చేయాలని తెలిపారు. తదనంతరం పాడేరు మాజీ శాసనసభ్యులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఈవీఎంలను మేనేజ్ చేసి అధికారంలో వచ్చిందని, టిడిపి పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడం లేదని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి మెజారిటీ స్థానంలో విజయం సాధించడానికి కృషి చేయాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళల పట్ల గతంలో సానుభూతి చూపుతూ అనేక రకాలుగా మాట్లాడారని, దాదాపు 35 వేల మంది మహిళలు కనిపించలేదని తప్పుడు ఆరోపణలు చేశారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో తప్పు చేసిన వారికి శిక్షించే అవకాశం ఉంది కానీ పవన్ కళ్యాణ్ ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వంపై అప్పట్లో తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి ఎంతో అవసరమని, 2029 ఎన్నికలలో వైసీపీ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తదనంతరం అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం మాట్లాడుతూ.. ఎలక్షన్ ముందు ప్రజలకు ఇస్తామన్న సంక్షేమ పథకాలు ఏమైతే ఉన్నాయో కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు వివరిస్తూ, కూటమి ప్రభుత్వ మోసాలు ప్రజలకు తెలియజేస్తూ గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు ఇచ్చే విద్య దీవెన వసతి దీవెన తల్లికి వందనం కార్యక్రమాలు ప్రభుత్వం అరకొరగా ఇస్తూ పూర్తిగా విస్మరించిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలని డిమాండ్ చేశారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించాలని సూచించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, జిల్లా జెసియస్ కోఆర్డినేటర్ అరబిరు జగబంధు, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులు సమస్యలను కౌన్సిల్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ గల్లా చిన్న

### పాడి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి సర్కార్ ప్రథమ లక్ష్యం






**ములగాడ ,పెన్ పవర్, జులై 21:** జీవీఎంసీ పరిధి పశ్చిమ నియోజకవర్గం 63వ వార్డు లో పాడి రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ గల్లా చిన్న, ఈ మేరకు సోమవారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులతో భేటీ అయ్యారు. సుమారు 70 - 80 మంది పాడి రైతులు గేదెలను ఆవులను పెంచుతూ జీవనాధారం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. వార్డ్ అభివృద్ధిని కాంక్షిస్తూ రైతులు సమస్యలను కౌన్సిల్ లో మాట్లాడి వాళ్ల సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పశువులు ప్రధాన రోడ్లపై పరిసరాలను అపరశుభ్రత చేస్తున్నాయని యారాడ వెళ్లే ప్రధాన మార్గంలో వీధిలైట్లు వెలగకు పోవడానికి ప్రధాన కారణాలు పశువులని పలువురు ఫిర్యాదులు చేస్తున్నారని, వాటిని నివారించేందుకు పాడి రైతులు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆదేశాల మేరకు పాడి రైతుల కోసం ప్రత్యేక ప్రణాళిక చేపడతామని ఆయన అన్నారు. క్రాంతి నగర్ గ్రామం లో ఆవులు, గేదలు పోషణకు మరియు వాటి నీడ నిమిత్తం ఏర్పాటు చేసేందుకు స్థల కేటాయింపు గతంలోనే జరిగిందని అందరికీ తెలిసిన విషయమేనని ఆయన కొనియాడారు. ఆ స్థలం లో గ్రామానికి వాటికి మధ్య ఒక గోడను ఏర్పరిచి మరింత అభివృద్ధి పరిచే దిశగా ప్రణాళిక చేపట్టమని శాసనసభ్యులు గణబాబు ఆదేశించారని ఆ విధంగా అడుగులు వేయడం జరుగుతుందని రైతులతో చర్చించారు. రైతులు సానుకూలంగా స్పందించడంతో వాటి అవసరా ల నిమిత్తం మౌలిక వసతులు అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు చేపడతామని ఎవరు అధైర్య పడవద్దని తెలిపారు. పాల బూతు విక్రయ కేంద్రాలుగా ఆ ప్రదేశాన్ని అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక చేపడతామని దీనివలన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయి అలాగే రైతు మరింత ఆర్థికంగా బలోపేతం అవుతాడని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్ , ప్లానింగ్ ఇన్స్పెక్టర్, స్థానిక పాడి రైతులు, ఎన్డీఏ కూటమి నాయకు లు ,తదితరులు పాల్గొన్నారు.

## 70 వార్డు ప్రజల నీటి సమస్యను పరిష్కరించండి
# కార్పొరేటర్ ఉరుకూటి చందు

- జీవీఎంసీ కమిషనర్ దృష్టికి 70 వార్డు నీటి సమస్యలు





**గాజువాక పెన్ పవర్ జూలై 21:** జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కార్పొరేటర్ ఉరుకూటి చందు 70 వార్డు నీటి సమస్యలపై కమిషనర్ కి ఫిర్యాదు చేశారు.
వార్డులో వాటర్ సప్లై సరిగ్గా జరగడం లేదని,ఒక టైం అంటూ పాటించడం లేదన,వారంలో రెండు మూడు రోజులు సప్లై లేక ప్రతి కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన,వార్డుకు రావలసిన వాటర్ పంపింగ్ కూడా సరిగా చేయడం లేదని,ప్రతి రోజు 3 లేక 4 కాలనీలకు వాటర్ సప్లై జరగడం లేదని,కొండమీద నివాసాలకు 5:30 లేక 6:00 జరగాల్సిన సప్లై 8:00 తర్వాత చేస్తున్నారని దీని వలన పనులకు పోయే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్యలను కార్పొరేటర్ విశీదీకరించారు.కమీషనర్ తగు చర్యలు తీసుకుని 70 వార్డు ప్రజల నీటి కష్టాలు తీర్చమని కోరారు.

# రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం.

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీరం. కొమరాడ. జులై 21.పెన్ పవర్.** కొమరాడ మండలంలో కొత్తతొడుము,పులిగుమ్మి గ్రామాల్లో సోమవారం నాడు జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా టీడీపీ నాయకులు,గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం టిడిపి శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి,సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని,ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం.పింఛన్ రూ.1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం,మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం,ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం.ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తాం అని తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్ పాత్రుడు,ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్,నాయకులు రాఘవ,శ్రీకర్,శ్రీను,రామకృష్ణకూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్న







**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జులై 21 :**విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్ర మాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ జూలై 21, సోమవారం నాడు నిర్వహించారు.
జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యల ను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారుల తో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను సంబంధిత అధికారు లకువివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్ర మంలో భాగంగా జిల్లా ఎస్పీ 39 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదుల్లో భూతగాదా లకు సంబంధించినవి 11, కుటుంబ కలహాలకు సంబంధించినవి 5, మోసాలకు పాల్పడినట్లు 5, ఇతర అంశాలకు సంబంధించినవి 18 ఫిర్యా దులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారు లు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసు కున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లాపోలీసు కార్యాలయానికి పంపాలని
సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బి సిఐ బి.సు ధాకర్,ఎస్ఐ ప్రభావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో సంకల్పం కార్యక్రమం.



**గుమ్మలక్ష్మీపురం జులై 21.పెన్ పవర్.** మండల కేంద్రం గల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి ఆధ్వర్యంలో సోమవారం నాడు సంకల్పం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని,వాటిని సేవించడం వలన జీవితాలు నాశనం అయిపోతాయని ఒక్కోసారి అధికంగా సేవించడం వలన ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.అలాగే కళాశాలలలో జూనియర్స్ పై ర్యాగింగ్ లాంటివి చెయ్యకుండా కలిసిమెలిసి సోదరభావంతో కలసి మెలసి ఉన్నతంగా చదువుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.శ్రీవరం,వైస్ ప్రిన్సిపల్ రామయ్య,ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కల్పన,ఏఎస్ఐ మహేశ్వరరావు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# "చింతపల్లిలో కార్మికులను వ్యక్తిగత కక్షతో తొలగింపు

- అధికారుల మొండి వైఖరికి నిరసనగా పోరాటానికి సిద్ధం
- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్



**చింతపల్లి పెన్ పవర్ జూలై 21 :-** చింతపల్లి మండలంలో మధ్యాహ్నా భోజన కార్యక్రమం నిర్వహిస్తున్న కార్మికులు విధుల నుంచి తొలగింపు పాలనను నిరసిస్తూ సోమవారం తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తాహసిల్దార్‌కు, స్థానిక ఎంఈఓకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ వ్యక్తిగత కక్షలతో గ్రామస్థాయి నాయకులు, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు వంటకారిణులపై అనుచితంగా తీర్మానాలు చేసి తొలగింపులకు యత్నిస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిన విషయాన్ని పురస్కరించుకొని, వంటపనికి ఆటంకం కలిగిస్తూ అన్యాయంగా వేధింపులు పెంచుతున్నారు, అని ఆరోపించారు.
అతి తక్కువ జీతాలకు ఎన్నో ఏళ్లుగా కృషి చేస్తున్న వంట కార్మికులు, అప్పులు చేసి పిల్లలకు మెనూ ప్రకారం భోజనాలు తయారు చేస్తుండగా ఇప్పుడిలా దురుద్దేశంతో తొలగింపులు చేయడం సరికాదన్నారు. పిల్లలు ఉంటేనే వంట చేయాలి అనే నిబంధన ఎక్కడా లేకపోయినా దాన్ని చూపించి వంటకారిణులను బలవంతంగా తొలగించాలన్న కుట్ర జరుగుతోందని చిన్నయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల ద్వారా విద్యా కమిటీపై ఒత్తిడి తెస్తూ తీసుకొచ్చే తీర్మానాలతో ఎవరిని తొలగించలేరు. ఈ కక్ష సాధింపు చర్యలు నిలిపివేయకపోతే, జిల్లావ్యాప్తంగా వంటలు బంద్ చేసి 'చలో కలెక్టరేట్' కార్యక్రమం నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాం, అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చిరంజీవి, మధ్యాహ్నా భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు పసుపులేటి లక్ష్మి, మండల అధ్యక్షురాలు పద్మ, జ్యోతి, సింహాచలం, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# 'అవినీతి, అక్రమాలకు బిగ్‌బాస్ చంద్రబాబే'

- వైయస్ఆర్‌సీపీ నేత పోతిన మహేష్

**తాడేపల్లి : పెన్ పవర్, జూలై 21**చంద్రబాబు రాజకీయ ప్రస్థానం నుంచి చూస్తే ఇప్పటివరకూ ఆయన చేయని అవినీతి లేదని వైయస్ఆర్‌సీపీ నేత పోతిన మహేష్ విమర్శించారు . ఏలేరు స్కాం నుండి నిన్నటి రాజధాని భూముల వరకూ అన్నింటిలోనూచంద్రబాబు దోచుకున్నారని ధ్వజమెత్తారు. అవినీతి, అక్రమాలకు బిగ్‌బాస్ చంద్రబాబేనని మండిపడ్డారు. సోమవారం తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన పోతిన.. జగన్‌ని బిగ్‌బాస్ అని వార్తలు రాస్తున్న ఈనాడే సంస్థే అతిపెద్ద ఆర్థిక నేరాలకు పాల్పడించన్నారు. వారి ఆర్థిక సామ్రాజ్యానికి భంగం కలుగుతోందని వైయస్ జగన్‌పై అడ్డగోలు వార్తలు రాస్తోందని పోతిన్ మహేష్ విమర్శించారు.
' 2014-19 కాలంలో మద్యం మాఫియా మొత్తాన్ని చంద్రబాబు తన గుప్పిట్లోనే పెట్టుకున్నారు. 4,380 మద్యం షాపులు, మరో 4,380 పర్మిట్ రూములు, 45 వేల బెల్టుషాపులు చంద్రబాబు హయాంలోనే వచ్చాయి. విచ్చలవిడిగా బ్రాండ్లు తేవటం, కమీషన్లు లాక్కోవటం అన్నీ చంద్రబాబు హయాంలోనే జరిగాయి. మద్యం మాఫియాని వ్యవస్థీకృతం చేసిందే చంద్రబాబు. జగన్ అధికారంలోకి వచ్చాక మద్యాన్ని నియంత్రించారు. ఇది తట్టుకోలేక జగన్‌పై ఇష్టానుసారం విష ప్రచారం చేశారు. మద్యం పాలసీ అంతా జగన్ హయాంలో పారదర్శకంగా జరిగింది. జగన్ నిర్ణయాలు చంద్రబాబు మాఫియాకి కంటకింపుగా మారాయి.
అందుకే మద్యం పాలసీ మీద విష ప్రచారం చేశారు. లిక్కర్ లో విషం ఉందని కూడా తప్పుడు ప్రచారం చేశారు. ఈ ప్రచారం తప్పని చెన్నై లోని ఎన్‌జీఎస్ ల్యాబ్ కూడా ధ్రువీకరించింది. అయినా సరే ఈ పచ్చమూక ఆగకుండా తప్పుడు ప్రచారం చేశారు. చంద్రబాబు హయాంలోనే రకరకాల బ్రాండ్లు వచ్చాయి. ప్రెసిడెంట్ మెడల్, పవర్ స్టార్ ఇలా అనేక బ్రాండ్లు తెచ్చింది చంద్రబాబే. 14 డిస్టలరీలకు చంద్రబాబే అనుమతులు ఇచ్చారు. జగన్ హయాంలో ఒక్క డిస్టలరీకి కూడా అనుమతులు ఇవ్వలేదు. కమీషన్ల తీసుకుని ఆర్డర్లు ఇచ్చింది కూడా చంద్రబాబు. దీనిపై ఎక్కడైనా చర్చించటానికి మేము సిద్ధం. ఐదు డిస్టలరీలకు యాభై శాతం ఆర్డర్లు ఇవ్వటం వెనుక కచ్చితంగా స్కాం ఉంది.
వైయస్ జగన్ హయాంలోని మద్యం పాలసీలో అక్రమాలు జరిగాయని సీసీఐలో టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. సీసిఐ విచారణ జరిపి ఎలాంటి అక్రమాలు జరగలేదని తేల్చి చెప్పింది. అయినా సరే చంద్రబాబు అండ్ కోకి బుద్ధి రాలేదు. ప్రతిసారీ ఏదో ఒక కుట్ర చేస్తూనే ఉన్నారు. కొన్ని బ్రాండ్లను ఉద్దేశపూర్వకంగా విక్రయాలు జరపలేదని టీడీపీ నేతలు ఆరోపించారు. నిజానికి ఆ సంస్థలు అడ్వాన్స్ గా నిధులు ఇస్తేనే సరఫరా చేస్తామన్నాయి. ప్రభుత్వం ఏ కంపెనీకైనా అలా అడ్వాన్సులు ఇస్తుందా?, చంద్రబాబు, ఆయన పార్టీ నేతల డిస్టలరీలకు ఆర్డర్లు రాలేదని విష ప్రచారం చేశారు.

**దోపిడీని వ్యవస్థీకృతం చేసింది చంద్రబాబు కాదా**

ప్రివలేజ్ ఫీజుని తన హయాంలో చంద్రబాబు ఎందుకు రద్దు చేశారు?, క్యాబినెట్ కి కూడా తెలియకుండా ఎందుకు చేశారు?, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని రాకుండా ఎందుకు అడ్డుకున్నారో చెప్పాలి?, అపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐఎంజీ సంస్థకు వేల కోట్ల విలువైన భూములు కట్టబెట్టి అక్రమాలు చేసింది చంద్రబాబు. ఏలేరు స్కాం నుండి రాజధానిలో భూముల కొనుగోలు వరకు అన్ని అక్రమాల్లోనూ చంద్రబాబే బిగ్ బాస్' అని పోతిన మహేష్ ఆరోపించారు.

# కష్టపడిన వారికి న్యాయం చేయకపోతే రాజీనామా చేస్తాం




- టీడిపి పార్టీకోసం కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు గుర్తించండి.
- న్యాయం జరగకపోతే మండలంలో 23 పంచాయితీల టిడిపి నుండి 500 పైబడి నాయకులు కార్యకర్తలు రాజీనామాకు సిద్ధం.
- టిడిపి పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, టిడిపి నాయకులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 21.**మండలంలో టిడిపి పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వకపోతే ముక్కుమూడిగా పార్టీకి రాజీనామా చేస్తామని టిడిపి అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు సోమవారం మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపుతో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, బాదుడే బాదుడు, బాబుతో నేను అనే కార్యక్రమాలు 23 పంచాయితీలలో విస్తృతంగా నిర్వహించి, కష్టపడి పనిచేసిన నాయకులను పక్కన పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మండల గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న సంస్థాగత ఎన్నికల్లో పార్టీ మండల పరిశీలికులు, మండల అధ్యక్షులు, కార్యదర్శి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వలన మండలంలో పార్టీకి తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. మండలంలో గల అన్ని పంచాయితీలలో వివిధ హెూదాల్లో ఉన్న కార్యకర్తలు నాయకులకు సంప్రదించకుండా సమన్వయ కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేయకుండా నిర్ణయాలు తీసుకోవడం వలన కష్టపడి పనిచేసిన వారికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. సంస్థాగత ఎన్నికలకు సంబంధించి పార్టీ ఇచ్చిన విధి విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ తెలుగుదేశం పార్టీ వారిని కాకుండా కమిటీల్లో ఇతర పార్టీల వ్యక్తులకు గ్రామ కమిటీల్లో చోటు కల్పిస్తున్న పరిశీలకులు, మండల అధ్యక్ష కార్యదర్శుల తీరుతో పార్టీకి నష్టం, అవమానం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు కష్టపడి పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపులతో అనేక కార్యక్రమాలు మారుమూల గ్రామాల సైతం తీసుకెళ్లి విస్తృతంగా ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేసిన కార్యకర్తలు, నాయకులకు పార్టీ ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నిస్తున్నారు. అధినేత చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో జైల్లో వెళ్లిన సందర్భంలో అనేక కార్యక్రమాలు అనేక పోరాటాలు చేశామని, అధినేత చంద్రబాబు నాయుడు కోసం జైల్లో వెళ్ళామని కేసులు పెట్టించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్న సమయాల్లో ఇప్పుడు మండలంలో ఉండే అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు పోరాటాలకు దూరంగా ఉండటమే కాకుండా పార్టీ కార్యక్రమాలు చేయక, చేసిన వారికి వ్యతిరేకిస్తూ బాబు స్కిల్ డెవలప్మెంట్ కేసులో డబ్బులు తినేసి జైల్లో వెళ్లారని, మేమెందుకు ఆయన కోసం పోరాటాలు చేయాలని చెప్పారని, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు సిగ్గు లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అప్పట్లో రాత్రనకా పగలనకా పార్టీ కోసం, పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పార్టీకి అంకితమైన కార్యకర్తలకు నాయకులకు న్యాయం చేయకపోగా వ్యతిరేకంగా మాట్లాడి పార్టీ నుండి దూరం చేసే కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా వారు చేస్తున్న అరాచకాలకు అంతులేదని, వీరిని కట్టడి చేయకుండా ఉంటే తెలుగుదేశం పార్టీకి తీవ్రమైన నష్టం జరుగుతుందని స్పష్టం చేశారు. అధిష్టానం తక్షణమే దీనిపై దృష్టి సారించి పార్టీ గైడ్ లెన్స్ ను వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకొని నిజమైన కార్యకర్తలు నాయకులకు న్యాయం చేయాలన్నారు. పార్టీ స్పందించి న్యాయం చేయకపోతే భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ నుండి మండల 23 పంచాయితీల కార్యకర్తలు నాయకులు సుమారుగా 500 మంది పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ అధ్యక్షులు రణసింగి నీలకంఠం పాత్రో, సీనియర్ నాయకులు కొచ్చో రామదాసు, గొల్లూరి రఘునాథ్, బూత్ ఇంచార్జ్ కూడ సుబ్రహ్మణ్యం, యూనిట్ ఇంచార్జ్ పెనుమాల చిరంజీవి, పాంగి రాము, వంతాల నాగేశ్వరరావు, మఠం అనిల్ కుమార్, అంబిడి నాగేశ్వరరావు, వెంగడ సదానందం, వంతాల కామేశ్వరరావు, మండల సోషల్ మీడియా కన్వీనర్ పాంగి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రం ప్రారంభం





నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

**విశాఖ దక్షిణం,పెన్ పవర్, జూలై 21 :** పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పోషక విలువ లతో కూడిన ఆహారాన్ని, ఆరోగ్యాన్ని, విద్యను అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశే షంగా కృషి చేస్తున్నాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన 8వ జోన్ 96వ వార్డు పరిధిలోని పెందుర్తి శారద నగర్ లోని వెంకటేశ్వర కాలనీలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన అంగనవాడి కేంద్రాన్ని ప్రారంభించా రు. నగర మేయర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక ఆహారాన్ని పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. అందులో భాగంగా వేంకటేశ్వర కాలనీలో జీవీఎంసీ నిధులతో నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అలాగే ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీస్ ప్రాజెక్టు ద్వారా వీరికి పోషక ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలువురు అంగనవాడి కేంద్రానికి కావలసిన సామాగ్రిని, పుస్తకాలను, ఇండెక్స్ స్టవ్ లు ను మేయర్ చేతుల మీదుగా అంగన్వాడి సిబ్బందికి అందించారు.
ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమావతి, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు, ఉప కార్య నిర్వహక ఇంజనీరు, సహాయక ఇంజనీరు, అంగన్వాడి కేంద్ర అధికారులు, పలువురు నాయకులు వేగి దివాకర్, వేగి పరమేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, ఆళ్ల రమేష్, కొల్లి రమేష్, పీల జితేంద్ర, వాసుపల్లి నరసింహులు, పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత

- వైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్
- సి బెళగల్ మండలంలో వైయస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం
- 'బాబు షూరిటీ-మోసం గ్యారంటీ' కార్యక్రమంపై దిశానిర్దేశం

**కర్నూలు: పెన్ పవర్ జూలై 21 :-** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికీ జగనన్న 2.0లో ప్రాధాన్యత ఉంటుందని వైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ పేర్కొన్నారు.'బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం మోసాలను ఇంటింటికి వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కోడుమూరు నియోజకవర్గంలోని సి బెళగల్ మండల వైయస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం సోమ వారం డాక్టర్ ఆదిమూలపు సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. 'బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు సతీష్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం కూడా పూర్తి చేయలేదన్నారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం రూ. 2 లక్షల కోట్లకు పైగా సంక్షేమానికి ఖర్చు చేసిందని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో సంక్షేమ పథకాలు లేవని, వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పథకాలను తాము చేసినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, మాటలకు గ్యారెంటీ లేదని, చంద్రబాబు నాయుడు మోసగాడని అన్నారు. కూటమి పాలనలో చోటు చేసుకున్న అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకులు తీసుకోవాలన్నారు.

**పార్టీ బలోపేతమే లక్ష్యం**

నా రాజకీయ గురువు, మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో కోడుమూరు నియోజకవర్గంలో వైయస్ఆర్‌సీపీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. ప్రజలకు సేవ చేయాలని రాజకీయ వచ్చానని, వైయస్ జగన్, కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి వెంట నడుస్తూ నియోజకవర్గంలో వైయస్ఆర్‌సీపీ జెండాను ఎగురవేస్తామన్నారు. నాయకులకు, కార్యకర్తలకు గతంలో మాదిరిగా ఎలాంటి అన్యాయం జరగకుండా చూసుకుంటామని మాటిచ్చారు. కష్టపడిన ప్రతి ఒక్కరికీ పదవుల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాస రెడ్డి, పాండు రంగన్న, దస్తగిరి, లోకేష్, ఇమ్మనియేలు, మంత్రాలయం, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ గోవిందా రెడ్డి, వైస్ ఎంపీపీ రఘు, జిల్లా అనుబంధాల నాయకులు నాగేశ్వర రెడ్డి, ఎస్ ఎం భాష, తులసిరెడ్డి,నరసింహారెడ్డి, పులి రాజు, కోడుమూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు నరసింహులు, డాక్టర్ వింగ్ అధ్యక్షులు, కో ఆప్షన్ మెంబర్ హారోన్, వాలంటరీ విభాగం అధ్యక్షులు మల్లికార్జున, శంకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి,రామ చంద్రా రెడ్డి, రామాంజనేయులు, సి బెళగల్ మండలఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జన్న, ఆర్ టి ఐ విభాగం అధ్యక్షులు నాగేష్, మహానంది , సురేష్, శేఖర్, శాంతి రాజు, సోషల్ మీడియా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో పాత పద్ధతిలోనే సరుకులు పంపిణీ చేయాలి

- యాప్ లా ద్వార చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ఇబ్బంది పెట్టడం తగదు.
- సిఐటియు మండల కార్యదర్శి కే శంకర్రావు, అంగన్వాడి యూనియన్ నాయకురాలు ఎస్ ఈశ్వరి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 21.** పాత పద్ధతిలోనే అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కె శంకర్ రావు, అంగన్వాడి యూనియన్ మండల కార్యదర్శి ఎస్ ఈశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో పలు సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తూ ఐసిడిఎస్ సిడిపిఓ యు విమల కుమారికి సమస్యతో కూడిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు సోమవారం మాట్లాడుతూ.. పేద గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆహారం, ఆరోగ్యం విద్యా అందించడం అంగన్వాడి లక్ష్యమని, అయితే పోషణ ట్రాకర్ యాప్, బాల సంజీవిని యాప్ తీసుకొచ్చి లబ్ధిదారులకు ఓటిపి ద్వారా ఈ కేవైసీ చేసి, ఫోటో క్యాప్చర్ చేస్తేనే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధనలు తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. గత పాత పద్ధతితో సంతకం తీసుకుని సరుకులు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అంగన్వాడి వర్కర్ ఫోటోతో పాటు లబ్ధిదారులకు ఫోటో తీసి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, లబ్ధిదారులకు సరుకులు తీసు కోవడానికి వచ్చినప్పుడు ఫోన్లు పనిచేయకపోవడం, నెట్ సిగ్నల్ లేకపోవడం సర్వర్లు పని చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెండు మూడు గంటలు కూర్చొన సరుకులు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని, లబ్ధిదారులు అంగన్వాడీ కేంద్రంలో మానసిక వేదనకు గురి అవుతున్నారన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో సిగ్నల్ సరిగ్గా ఉండదని, లబ్ధిదారులకు సరుకుల పంపిణీ మొత్తం ఆన్లైన్ ద్వారానే జరగాలని అధికారులు ఒత్తిడితో ప్రీస్కూల్ దెబ్బ తింటుందన్నారు. ప్రీస్కూల్ బలోపేతం చేస్తామని చెబుతున్న ప్రభుత్వం యాప్ లా ద్వారా ఆటంకం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, ప్రీస్కూల్ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేలు చెల్లించాలని, సెంటర్ నిర్వహణకు అన్ని సరుకులు ఒకేసారి ఇవ్వాలని, మెనూ ఛార్జీలు పెంచాలని, ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు పార్వతి, సత్యవతి, భవాని, మౌలమ్మ, చిలకమ్మా తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

- కిలగాడ ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు
- అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 21.** మండలంలో గల కిలగడప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. వైద్య అధికారులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించక పోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రంలో హాజరు పట్టికలు పరిశీలించి, స్టాఫ్ నర్సులు, వైద్యులు ఎంతమంది విధుల్లో ఉన్నారో ఆరా తీశారు. కొందరు ఉద్యోగులు విధులకు హాజరయినప్పటికీ హాజరు నమోదు చేయకుండా ఉండటాన్ని గమనించి విధులు నిర్వహిస్తున్నా సిబ్బందిని మందలించారు. ఆసుపత్రిలో వచ్చే రోగులకు వైద్యాధికారులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని, సమయానికి ఆసుపత్రికి చేరాలని ఆయన అన్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న రోగులకు సరైన వైద్యం అందుతుందా లేదా అనిరోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పూర్తిస్థాయిగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని ఆయన వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో సమయం 11 గంటలు అవుతున్న విధులకు హాజరు కాని ఆస్పత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వైద్య అధికారిని శిరీషను ఫోన్లో ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయానికి ఆసుపత్రికి చేరాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే మత్స్యలింగం అన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలన్న

# చంద్ర బాబు కోరిక ఈ జన్మకు నెరవేరదని

## ఎంపీ మిధున్ రెడ్డి అరెస్టు కేవలం కక్షపూరిత చర్య మాత్రమే.



Tour Programme of Smt. S. Savitha, In charge Minister for YSR Kadapa District & Hon'ble Minister for BC Welfare, Economically Weaker Sections Welfare, Handlooms & Textiles, Government of Andhra Pradesh.

| TOUR DETAILS | | | |
|---|---|---|---|
| 22.07.2025 | DEP | 10:00 Hrs | Proceed to Kempegowda International Airport, Bengaluru, Karnataka from Hon'ble Minister Residence, Penukonda, Sri Satya Sai District. (By Road) |
| | ARR | 11:30 Hrs | Kempegowda International Airport, Bengaluru, Karnataka (Terminal -I) |
| | DEP | 12:35 Hrs | Bengaluru to Vishakapatnam (By IndiGo Flight 6E-6336) |
| | ARR | 14:15 Hrs | Vishakapatnam International Airport, Vishakapatnam District. |
| | DEP | 14:30 Hrs | Proceed to Anakapalli, Anakapalli District. (By Road) |
| | ARR | 15:30 Hrs | Anakapalli, Anakapalli District. |
| | | 15:30 Hrs To 20:30 Hrs | **Locally arranged Programs,** 1. **Nookambika Temple Darshan** 2. సుపరిపాలనలో తొలి అడుగు (Door to Door Awareness Program) in Anakapalli Town 3. **Meeting at Pentakota Convention Hall, Anakapalli.** |
| | DEP | 20:30 Hrs | Proceed to Railway Station, Vishakapatnam, Vishakapatnam Dist. from Anankapalli, Anakapalli Dist. |

OSD/PS/PA
To Hon'ble Minister for BC Welfare, Economically Weaker Sections Welfare, Handlooms & Textiles, Government of Andhra Pradesh.

Room No. 131, Ground Floor
Building No. 4,
A.P. Secretariat, Velagapudi,
Amaravati-522238

| | | | |
|---|---|---|---|
| | ARR | 21:30 Hrs | Railway Station, Vishakapatnam, Vishakapatnam Dist. |
| | DEP | 22:00 Hrs | Vishakapatnam to Vijayawada (By Train :20805) |
| 23.07.2025 | ARR | 03:25 Hrs | Vijayawada Railway Station, NTR Dist. |
| | DEP | 03:30 Hrs | Proceed to Hon'ble Minister Residence, Tadepalli. |
| | ARR | 03:50 Hrs | Hon'ble Minister Residence (Jayabheri The Capital, Kunchanapalli) Tadepalli, Guntur Dist. |

- వైయస్సార్సీపీ నేతల అరెస్టుల మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధి మీద లేదు :
- సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఫైర్.
- ఏలేరు, ఐఎంజీ భూములు కేసుల్లో చంద్రబాబే బిగ్ బాస్
- స్కిల్ స్కామ్, ఐఆర్ ఆర్ ఎలైన్ మెంట్ లోనూ బాబే బిగ్ బాస్
- చివరికి బ్రీఫ్డ్ మీ కేసులోనూ బాబే బిగ్ బాస్
- వెన్నుపోట్లు, రాజకీయ కుట్రలు, కుతంత్రాల్లో చంద్రబాబే బిగ్ బాస్
- తేల్చి చెప్పిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్.
- హామీలు అమల్లో విఫలమైన కూటమి ప్రభుత్వం
- హామీలు అమలు చేయలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్
- ప్రజా సమస్యలు పరిష్కరించమంటే అక్రమ కేసులు
- వైయస్సార్సీపీ నేతలపై అడుగడుగునా కక్ష సాధింపులు
- అందులో భాగంగానే మిధున్ రెడ్డి అరెస్టు
- వైయస్సార్సీపీ నేతలు, కార్యకర్తల పైనా దాదాపు 2700 కేసులు
- కూటమి పాలనపై ధ్వజమెత్తిన గుడివాడ అమర్
  లేని స్కామ్ లో మీడియా ట్రయిల్స్
- వైయస్సార్సీపీ కీలక నేతలపై ఎల్లో మీడియాలో వరుస కథనాలు
- వాటి ఆధారంగా సిట్ అధికారులు దర్యాప్తు
- ఇదే ఇప్పుడు కొత్త మోడస్ ఆపరెండా
- ప్రభుత్వం, ఎల్లో మీడియా తీరుపై తీవ్రంగా మండిపడ్డ అమర్నాథ్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం. జులై 21 :** కూటమి పార్టీలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద కక్షసాధింపు, కేసులు, అరెస్ట్ లు మీద ఉన్న శ్రద్ధ..ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంపై లేదని అనకాపల్లి వైయ స్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడి వాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.గడిచిన 14 నెలల్లో వైయస్సార్సీపీ కార్యకర్తలు, గ్రామాల్లో ఉన్న నాయకులు, సోషల్ మీడియా యాక్టివిస్టుల సహా రాష్ట్ర స్థాయిలో ఉన్న నాయకుల మీద కూటమి ప్రభుత్వం దాదాపు 2700 కేసులు నమోదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే వైయస్సార్సీపీ సీనియర్ పార్లమెంటేరియన్ మూడోసారి ఎంపీగా ఎన్నికై న మిధున్ రెడ్డిని లిక్కర్ స్కామ్ పేరుతో విచార ణకు పిలిచి అరెస్టు చేయడంపై అమర్నాథ్ మండపడ్డారు. కేసులు, అరెస్టులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలన్న చంద్ర బాబు కోరిక ఈ జన్మకు నెరవేరదని తేల్చిచె ప్పారు.ఇంకా ఆయన ఏమన్నారంటే.మీడియా ట్రయిల్స్ – సిట్ దర్యాప్తు:లిక్కర్ స్కామ్ పేరుతో జరుగుతున్న విచారణ తీరు ఆశ్చర్యకరంగా ఉంది. తెలుగుదేశం పార్టీ గెజిట్ పత్రికల్లాంటి ఈనాడు, ఆంధ్రజ్యోతి చేస్తున్న మీడియా ట్రయిల్స్ చూస్తుంటే వీరు చేస్తున్న విచారణ ను సిట్ అధికారులు తీసుకున్నట్టు కనిపిస్తోంది. సిట్ అధికారులు ఎవరినైనా అరెస్టు చేసే ముందు కానీ, లేదా విచారణకు తీసుకునేముం దు ఈనాడు లోనూ, ఆంధ్రజ్యోతి లోనూ ప్రధానమైన కథనం వస్తుంది. తద్వారా వారం రోజుల్లో దర్యాప్తు అధికారులు ఏం చేయబోతు న్నారో తెలిసిపోతుంది. ఎంపీ మిధున్ రెడ్డి అరెస్టు కేవలం కక్షపూరిత చర్య మాత్రమే. వైయస్సార్సీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డితో సహా పార్టీ నేతలందరం ఈ అరెస్టును పూర్తిగా ఖండిస్తున్నాం. ఇవాళ ఈనాడులో బిగ్ బాస్ జగనే అంటూ ఓ కథనం, ఆంధ్రజ్యోతిలో ముడుపులు మూలవిరాట్టుకే అని ఆర్టికల్ వస్తుంది. ఛార్జ్ షీట్ లో ఏం రాయాలో, ఎంక్వైరీలో ఎవరేం చెబుతారో, ఎవరు సాక్షులో, ఏవరెవరి మీద కేసులు పెట్టాలో, తర్వాత ఎవరిని అరెస్టు చేయాలో ఈనాడు, ఆంధ్రజ్యోతి చెబుతాయి. వాటి కథనాల ప్రకారం సిట్ దర్యా ప్తు నడుస్తుంది. ఆ మేరకు అరెస్టులు ఉంటా యి. ఆ మేరకు కక్ష సాధింపు చర్యలు చేపడతా రు. ఇదే ఇవాళ రాష్ట్రంలో కనిపిస్తోంది.ప్రజల దృష్టిని మర్చలడానికే అక్రమ కేసులు: చంద్రబా బు నాయుడు గతంలో మొదటసారి జగన్మోహ న్ రెడ్డిపై కుట్ర చేసినప్పుడు 151 సీట్లు వచ్చాయి. మరలా ఇప్పుడు రెండోసారి కుట్ర చేస్తున్నారు. రేపు మీ భవిష్యత్తు ఏంటో ఒక్కసారి ఆలోచన చేసుకొండి. మీ వ్యక్తిగత కక్షలతోనో, వైయస్సార్సీపీని ఇబ్బంది పెట్టాలన్న ఆలోచన మానుకుని... ప్రభుత్వ పనితీరు మీద ప్రజలకిచ్చిన హామీల మీద, మీరు చెప్పిన సూపర్ సిక్స్ మీద శ్రద్ధ పెట్టండి. 14 మాసాల పాలనలో ఏ ఒక్క హామీని అమలు చేయకుండా నే.అడిగితే అన్నీ అమలు చేశామనో లేకపోతే నాలుక మందం అనో.మక్కలు ఇరగ్గొడతామనో అంటున్నారు.ఎందుకు ఈ మాటలన్నీ వస్తున్నా యంటే.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ ప్రజల్లోకి వెళ్తుంది. జగన్మోహన్ రెడ్డి గారు ప్రజాసమస్యల మీద ప్రజల్లోకి వెళ్తుం టే విపరీతంగా జనం వస్తున్నారు. వీటన్నింటి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ఈ అక్రమ కేసులు, అరెస్టులు చేస్తున్నారు.ఇదీ మోడస్ ఆపరెండీ: దాదాపు 6-7 నెలలుగా ఈ కేసు నడుస్తోంది. అప్పట్లో ఈ కేసులో కీలకవ్యక్తి .. కింగ్ పిన్ రాజ్ కసిరెడ్డి అన్నారు. ఇవాళ మరలా మిధున్ రెడ్డి ప్రధాన సూత్రధారి అంటున్నారు. ఇదంతా ఓ పద్ధతి ప్రకారం జరుగుతుంది. వైయస్సార్సీపీ కీలకమైన, సీనియర్ నాయకు లను ముందుగా టార్గెట్ చేస్తారు. ఆ తర్వాత వారిపై వారం రోజులపాటు వరుసగా వారి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ ఈ పత్రికల్లో వార్తలు రాస్తారు. దీనంతటికీ ఫలానా వ్యక్తి బ్యాక్ బోన్ అని ఫోకస్ చేస్తారు. మరుసటి రోజే సిట్ నుంచి నోటీసు వస్తుంది. నోటీస్ కు స్పందనగా విచారణకు వెళ్తే అరెస్టు చేయడం ఇదీ రాష్ట్రంలో జరుగుతున్న మోడస్ ఆపరెండీ. ఆధారాలు, సాక్ష్యాలు ఏవీ ఉండవు. వాళ్లు ఫోన్ లో మాట్లాడుకున్నారు... అది దీని గురించే అని చెప్తారు.ఇవాళ మరలా కొత్తగా బిగ్ బాస్ జగన్మోహన్ రెడ్డి గారే అంటూ. కొత్త రాతలు. ప్రభుత్వ ఆలోచనా విధానం ఈ పత్రికలు ద్వారా చెప్పిస్తున్నారా.? లేకపోతే పత్రికలు చెప్పినట్టే వారు చేస్తున్నారా.? ఈ రెండిండిలో ఏదో ఒకటి జరుగుతుంది. లేని లిక్కర్ స్కాంలో ముందుగా రూ.1 లక్ష కోట్లు, ఆ తర్వాత రూ.35 వేల కోట్లు, మూడు రోజుల క్రితం రూ.18వేల కోట్లు, ఇవాళ కొత్తగా రూ.3,500 కోట్లు అని వీళ్ల పత్రికల్లో రాశారు. ఏది కరెక్ట్.అక్రమ కేసు పెట్టారు కాబట్టి ఏదో ఒక సంఖ్య చెప్పాలి కాబట్టి చెప్పినట్టు అనిపిస్తోంది. చెప్పిన అబద్ధాన్నే పదే పదే చెబితే ప్రజలు నమ్ముతారు అనే ఉద్దేశ్యంతో గతంలో జగన్మోహన్ రెడ్డి గారిపై 15 ఏళ్లుగా రూ.లక్ష కోట్లు అని ప్రచారం చేశారో.. ఇప్పుడు కూడా అదే తరహాలో ప్రయత్నం చేస్తున్నారు. అలా వచ్చిన డబ్బుతో ఆఫ్రికాలో కంపెనీ పెట్టారని ఒకసారి, ఎన్నికల్లో ఖర్చు పెట్టారని మరోసారి రాస్తారు. ఒక్కసారైనా డబ్బులు పట్టుకోలేదు. ఇందులో ఏది నిజం. డబ్బు మళ్లింపు మీరు రుజువు చేయగలిగారా.? చంద్రబాబు 2014-19లో స్కిల్ స్కాం కేసులో రూ.3350 కోట్లు సీమెన్స్ కంపెనీతో టై అప్ అయి... 10 శాతం ప్రభుత్వం కడితే రూ.3వేల కోట్లు కంపెనీ పెడుతుందని చెప్పి దాదాపు రూ.300 కోట్లు డబ్బు ట్రాన్స్ ఫర్ చేశారు. ఆ డబ్బు మీకు వచ్చిందని మేం ఆరోజు అసెంబ్లీ సాక్షిగా సాక్ష్యాలతో సహా చెప్పాం. మీరు చేసిన అక్రమా లు, అన్యాయాలను ప్రజలముందుంచాం.

అక్రమ కేసులు పెట్టి ఇంత మందిని అరెస్టు చేసి, ఇబ్బంది పెడుతున్నారు. మీ దగ్గర ఆధారాలుం టే బయట పెట్టండి. ఇది రాజకీయ కక్ష కాకపోతే మరేంటని ప్రజలు అడుగుతున్నారు.. లిక్కర్ వ్యవహారంలో డబ్బును తీసుకెళ్లి స్టార్టప్ కంపెనీలో పెట్టారని చెబుతున్నారు. ఇటీవల విశాఖలో ఉర్సా కంపెనీకి ఎకరా రూ.5.50 కోట్లు విలువైన భూమిని రూ.50 లక్షలకి కట్టబెట్టారు. ఫిబ్రవరిలో నమోదైన కంపెనీకి ఏప్రిల్ లో సుమారు 59 ఎకరాలు ఊరూ పేరు లేని ఉర్సా కంపెనీకి కేటాయించారు. వేల మందికి ఉద్యోగ అవకాశాలు, రూ.10 వేల కోట్లు పెట్టుబడి అని గొప్పలు చెప్పుకున్నారు. ఇవన్నీ స్కాములు కావా.?ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదుర్కోలేక కేవలం అధికారం ఉంది కాబట్టి వారిని ఇబ్బంది పెట్టాలన్న తాపత్రయమే కనిపిస్తోంది. ఎలాంటి ఆధారాలు లేకుండా మిధున్ రెడ్డిని అరెస్టు చేశారు. దీనికి కొనసాగింపుగా జగన్మోహన్ రెడ్డి గారి మీద తప్పుడు కథనాలు రాశారు. అంటే జగన్మోహన్ రెడ్డి గారిని ఏదో ఒక రకంగా అరెస్టు చేయాలనే ప్రయత్నం కనిపిస్తోంది. కుతంత్రాలు, వెన్నుపోట్లకు చంద్రబాబే బిగ్ బాస్:రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడం లోనూవిద్య, వైద్య రంగాల్లోనూ పోర్టుల నిర్మా ణంలోనూ రాష్ట్రంలో మార్పులు తీసుకురావ దం లోనూ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తే రాజకీ యంగా కుట్రలు, కుతంత్రాలు, వెన్నుపోటు రాజకీయాల్లో బిగ్ బాస్ చంద్రబాబు నాయుడు.

ముఖ్యమంత్రి అయిన తొలినాళ్లలో ఏలేరు స్కామ్ కు ఆద్యుడు చంద్రబాబు నాయుడు. ఆయన హయాంలో ఎకరానికి 1000 చెట్లు అని రైతుల దగ్గర నుంచి డబ్బులు కొట్టేశారు. ఏడు కేసుల్లో బాబు బెయిల్ మీద ఉండి ఇవాళ అందరికీ నీతులు చెబుతుంటాడు. స్టేలు తెచ్చుకోవడంలో బిగ్ బాస్ చంద్రబాబు. ఆపద్ధ ర్మ ముఖ్యమంత్రిగా ఐఎంజీ భారత్ సంస్థకు 400 ఎకరాలు ఇచ్చి దాంట్లో ముడుపులు తీసుకోవడంలో చంద్రబాబు బిగ్ బాస్. ఎమ్మెల్సీలను కొనుగోలు చేసిన వ్యవహారంలో బ్రీఫ్ డ్ మీ అంటూ దొరికిపోయిన బిగ్ బాస్ చంద్రబాబు నాయుడు. సినిమా డైరెక్షన్ ల కోసం, పబ్లిసిటీ స్టంట్ల కోసం 29 మంది ప్రాణాలు పణంగా పెట్టడం చంద్రబాబు బిగ్ బాస్. ఇవన్నీ ఈనాడు పేపరు రాయాలి. అప్పుడు అమ్మకాలు గణనీయంగా పెరిగి ఉండేవి.అమరావతి రింగ్ రోడ్డు అలైన్ మెంట్, వీటన్నింటిలోనూ చంద్రబాబు బిగ్ బాస్. మా హయాంలో ప్రారంభించిన 16 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను, మూడు పోర్టులను నిర్మిస్తుంటే వాటిని అమ్మకానికి పెట్టారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గాలికొదిలేసి.కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కక్ష సాధి స్తూ.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలన్న మీ కోరిక ఈ జన్మకు నెరవేరదు. మీరు, మీ కుమారుడు బ్రతికున్నంత




# సీఎం చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి

## 6 కోట్లు విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే.

## చలంచర్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.









**కావలి: పెన్ పవర్- (ఆర్సీ ఇంచార్జ్ )జులై 21**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనానుభవంతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని వివరించారు. సోమవారం కావలి రూరల్ మండల పరిధిలోని చలంచర్ల పంచాయతీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తో కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలంచర్ల పంచాయతీలో రూ.6 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల అమలుపై ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు సేకరించారు. సీఎం చంద్రబాబు పాలన బాగుందా అని తెలుసుకున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి.. వారి సమాధానాలపై హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు.

ఇంటింటికి తెలుగుదేశం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు కే దక్కుతుందన్నారు. ఈ ఏడాది కాలంలో 20 సార్లు ఢిల్లీ వచ్చిన సీఎం.. ఒక్క క్షణం కూడా తీరిక లేకుండా పనిచేస్తున్నారని వివరించారు. నిత్యం కేంద్ర మంత్రులను కలుస్తూ.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను సాధిస్తుంటారని పేర్కొన్నారు. ఇంతలా కష్టపడి పనిచేసే సీఎం పాలనలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. కావలి అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎంతో కష్టపడుతున్నారని, ఈ రోజు దాదాపు 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కావలి నియోజకవర్గం తన సొంత ప్రాంతమని, ఈ ప్రాంత అభివృద్ధికి తప్పకుండా కట్టుబడి ఉన్నామన్నారు. బిపిసిఎల్, దగదర్తి ఎయిర్‌పోర్ట్ వంటి ప్రాజెక్టులతో కావలిలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ప్రజలను పేరు పెట్టి పిలవడం అమితానందాన్ని ఇస్తోందన్నారు. 2018లో చలంచర్ల గ్రామంలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ పెట్టామని, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా పనిచేస్తోందన్నారు. గ్రామంలో ప్రజల ఆప్యాయతానురాగాలు మర్చిపోలేమని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 200 వాటర్ ప్లాంట్లను స్థాపించామని పేర్కొన్నారు. కావలి అభివృద్ధి గురించి ఎమ్మెల్యే కృష్ణారెడ్డితో చర్చించానని, కచ్చితంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో చలంచర్ల గ్రామం తనను అక్కున చేర్చుకుందని, అందుకే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామన్నారు. ఇంకా అనేక పనులు పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. చలంచర్ల రోడ్డు నిర్మాణం పూర్తయిందని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు ఇస్తున్నామన్నారు. సిరిపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి కి పబ్లిసిటీ అంటే నచ్చదని, విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ అందరిని ఆదుకుంటారన్నారు. 2018లో ఈ గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీరు అందించారని గుర్తు చేశారు. కావలి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల వెంకటరావు, నాయుడు రాంప్రసాద్, ఛాగంటి వెంకటేశ్వర్లు, గుర్రం సునీల్, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యుల్ని కలిసిన మాసారపు సుబ్బయ్య



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 21**

తిరుపతి పద్మావతి అతిథి గృహంలో గిరిజన సంక్షేమ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు. గుమ్మడి.సంధ్యారాణి మేడం గిరిజన శాఖ అధికారులతో మీటింగ్ జరిగినది, ఈ మీటింగ్ లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు మాసారపు సుబ్బయ్య పాల్గొనడం జరిగినది.

## రథంపై ఊరేగిన శ్రీసుబ్రహ్మణ్యస్వామి

**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 21 :**

శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని చెంగల్రాయ స్వామి ఆలయంలో ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం రథోత్సవాన్ని అధికారులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం స్వామివారిని రథ మండపంపై ఆసీనులు గావించి పురవీధులలో ఊరేగించారు.



## కొండూరు పంచాయతీలో దైవ పూజల చాటున జరిగే క్షుద్ర పూజలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### వందవాకం నాగరాజు సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి

**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై21**

తిరుపతి జిల్లా తడ మండలం, కొండూరు గ్రామపంచాయతీ నేషనల్ హైవే ని ఆనుకొని ఉన్న ఓం శ్రీ జగత్ చాముండేశ్వరి శక్తిపీఠం లో రకరకాల క్షుద్ర పూజలు, శబ్దాలు, శక్తిపీఠం చుట్టుపక్కల క్షుద్ర పూజలు చేసిన తర్వాత నిమ్మకాయలు, టెంకాయలు పసుపు కుంకుమ తో కొండూరు గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి వందవాకం నాగరాజు తెలిపారు. ఈ విషయమై అనేక సార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన, అధికారులు బోర్డులు పెట్టిన, పూజారి మాత్రం ఆ ప్రాంగణాన్ని వదిలి పోలేదు. ఆ ఆవరణంలో ఉండే కొండూరమ్మ గ్రామ దేవతే మాకు చాలు, మాకు ఎటువంటి శక్తి పీఠాలు అవసరం లేదని పూజారికి చెప్పిన వినలేదని గ్రామస్తులు తెలిపారని, మహిళలు, పురుషులు, ఫోటోలు ఉన్నాయని, ఆయుర్వేదిక మందులు కూడా వాడుతున్నారని, కొండూరు గ్రామంలో ఈమధ్య చాలామందికి మరణం సంభవించి చనిపోయారని, ఇలా జరగటంతో కొండూరు గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని సిపిఎం (యం) నాయకులు తెలిపారు. ఆదివారం కొండూరు గ్రామస్తులు శక్తి పీఠాన్ని ధ్వంసం చేసినప్పుడు అధికారులు వారం రోజులు సమయం అడిగారని, కాబట్టి ఈ వారం రోజుల్లో ఆ శక్తిపీఠాన్ని పూర్తిగా తీసి వేయించి కొండూరు గ్రామ ప్రజల భయాన్ని పోగొట్టాలని సిపిఐ(యం) పార్టీ తరపున తెలియజేస్తున్నామని హెచ్చరించారు. పై కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు సుధాకరరావు, మండల సిఐటియు కార్యదర్శి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.







## ఏపీఎండీసీ ద్వారా అప్పులు ప్రమాద ఘంటికలు: తిరుపతి ఎంపీ గురుమూర్తి

### పార్లమెంటు వేదికగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాజ్యాంగ, ఆర్థిక ఉల్లంఘనలు.




**తిరుపతి/పెన్ పవర్/జూలై 21**

రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపిఎండిసి), రూ.9 వేల కోట్ల విలువైన నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లు జారీ చేసింది. ఈ డిబెంచర్లకు సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యక్ష డెబిట్ ఆదేశం ద్వారా ఒక ప్రైవేట్ డిబెంచర్ ట్రస్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా నుండి నేరుగా నిధులను తీసుకునే అధికారం కల్పించబడిందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రత్యేక అధికరణ 377 ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశం పలు ప్రశ్నలను లేవనెత్తుతోందని, రాష్ట్ర ఖజానా నుండి నిధులను ఉపసంహరించుకోవడానికి శాసనసభ ఆమోదం తప్పనిసరి అని నిర్దేశించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 203, 204 లను ఈ ఆదేశం బైపాస్ చేస్తుందని కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా అని ప్రశ్నించారు. అలాగే, ఈ డిబెంచర్ల ద్వారా వచ్చిన నిధులు మైనింగ్ లీజులకు ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి మళ్లించబడుతున్నాయి, ఇది వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేయడంతో సమానమన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతి లేకుండా రాష్ట్రాలు అప్పు చేయకూడదని నిర్దేశించే ఆర్టికల్ 293(3) నియమావళిని ఉల్లంఘించడం కాదా అని కూడా ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(3)ల నియమావళిని పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని తిరుపతి ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేసారు.

## మహిళ నేత్రదానం





**కావలి : పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) జులై 21**

కావలి పట్టణం వైకుంఠపురంకి చెందిన మెతుకు అలకనందా ( 59 ) ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు వారి స్వగృహము నందు మరణించారు. ఆమె నేత్రాలను కావలి రెడ్‌క్రాస్ సభ్యుడు ఏజె మల్లేశ్వరరావు ప్రేరణతో ఆమె భర్త మెతుకు కోటయ్య నేత్రదానానికి అంగీకరించారు. కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగం పర్యవేక్షకురాలు ఎలింద్ర శ్రీవాణి అలకానంద నేత్రాలను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఆమె కార్నియా లను ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్ సునీల్ సేకరించారు. కుటుంబసభ్యులకు మల్లేశ్వరరావు నేత్రదాన నేత్రదాన ప్రశంసాపత్రాన్ని అందచేసారు. మరణానంతరం నేత్రదానం చేయుట వలన మరో ఇద్దరికీ చూపు కల్పించవచ్చని, నేత్రదానాన్ని కుటుంబ సంప్రదాయంగా పాటించాలని ఇలింద్ర శ్రీవాణి పేర్కొన్నారు. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 138వ నేత్రదానమని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ తెలిపారు.

## ఎఫ్.ఆర్.ఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి- సిఐటియు, ఐ. ఎఫ్.టి.యు




**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 21:**

తొట్టంబేడు మండల కేంద్రంలోని స్థానిక మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఆవరణలో సోమవారం మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రజలు అందుకుంటున్న సేవలను పొందుటకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్లు నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు, ఐఎఫ్టియు నాయకులు పెనగడం గురవయ్య, జాకీర్ సంయుక్తంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని నిలిపివేయాలనే దురుద్దేశంతోనే ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. అలాగే ఈ విధానం వలన గర్భిణీలు, బాలింతలు, ఆరు నెలల పసికందుల నుండి మూడు సంవత్సరాల వయసు గల పిల్లలకు అంగన్వాడీలు ఇంటి వద్దనే అందించే పౌష్టికాహారం అందుకుండా పోతుందని అన్నారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల ఫోటో లు యాప్ లో పొందుపరచకపోతే అంగనవాడి వర్కర్లను ఉద్యోగాల నుండి తొలగిస్తామని అధికారులు బెదిరించడం గమనార్హం. నిత్యం ప్రజల కోసం సేవలందిస్తున్న అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క సంక్షేమ పథకం వారికి అందేలా చర్యలు తీసుకోవాలని సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గంధం మణీ, అంగన్వాడీ వర్కర్లు రేవతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బి సి జనార్ధన్ రెడ్డి తో కలిసి సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్.పాశం



**గూడూరు, పెన్ పవర్, జూలై 21:**

సూపరిపాలనలో తొలి అడుగు 14వ రోజు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బి.సి జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గూడూరు పట్టణం 4వ వార్డులోని జనార్దన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తానంకి నానాజీ తో కలిసి, గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. ప్రభుత్వం తూనిక తప్పని విధంగా పనిచేస్తోందని, ప్రతి ఒక్కరి సమస్యపై పట్టుదలతో స్పందిస్తున్నదని ఎమ్మెల్యే డా. సునీల్ కుమార్ తెలిపారు.

# రూ.2 కే షర్ట్.. ఇన్ స్టా రీల్ వైరల్.. ఓనర్ పరార్.. ఏం జరిగిందంటే.?




**హైదరాబాద్ పెన్ పవర్:** సోషల్ మీడియాలో జరిగే ప్రచారాల సంగతి తెలిసిందే. అందులో ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో తెలుసుకునేసరికి వ్యవహారం చేతులు దాటిపోతుంటుందని అంటారు. ఈ క్రమంలో ఓ బట్టల వ్యాపారి అత్యుత్సాహంతోనో.. లేక, బిజినెస్ టెక్నిక్ లో భాగంగానో ఓ ప్రకటన చేశారు. అది కాస్తా స్థానికంగా సంచలనంగా మారడంతో.. వ్యవహారం చినిగి చేటయ్యి.. పోలీసుల ఎంట్రీ వరకూ వెళ్లింది.అవును... సోషల్ మీడియా వచ్చిన తర్వాత చాలా మంది రూపాయి ఖర్చు లేకుండా పబ్లిసిటీ చేసుకునే పనుల్లో బిజీగా ఉంటున్నారు. అయితే అందులో కొన్ని సహేతుకంగా ఉండటంతో సక్సెస్ అవుతుంటే.. మరికొన్ని మాత్రం తేడా కొట్టి మొదటికే మోసం తెస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా రూ.2 కే షర్ట్ అని ప్రకటించిన షాప్ యజమానికి షాక్ తగిలింది.వివరాల్లోకి వెళ్తే... మెదక్ జిల్లా నర్సాపూర్ లోని ఓ బట్టల షాపు యజమాని.. తాజాగా ఇన్ స్టాగ్రామ్ లో ఓ రీల్ పోస్ట్ చేశారు. ఇందులో భాగంగా.. కేవలం 2 రూపాయలకే షర్ట్ అంటూ ఇన్ స్టాగ్రామ్ లో ప్రచారం చేశాడు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి 11 గంటల 10 నిమిషాల వరకూ మాత్రమే ఈ ఆఫర్ అని ఓ కండిషన్ కూడా పెట్టాడు.దీంతో.. దీనికి సంబంధించిన పోస్ట్ ని నెటిజన్లు తెగ షేర్ చేసుకున్నారంట. దీంతో.. సోమవారం ఉదయం 11 గంటలకంటే ముందే షాపు వద్దకు యువకులు క్యూ కట్టారు. దీంతో... పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఈ సమయంలో పెద్ద తోపులాటే జరిగింది. దీంతో ఆ షాపు యజమాని బెంబేలెత్తిపోయాడు. ఏదో అనుకుంటే ఇంకేదో అయ్యిందన్నట్లుగా పరిస్థితి మారింది.దీంతో... షాపు క్లోజ్ చేసి పరారయ్యాడు. దీంతో... షాపు ముందు యువకులు పెద్ద ఎత్తున గుమిగూడి హల్ చల్ చేశారు! ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. ఆ షాపు వద్ద గుమిగూడిన యువకులను చెదరగొట్టారు. అనంతరం ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, షాప్ ఓనర్ కోసం గాలిస్తున్నారని తెలుస్తోంది.

# వారిపై మంత్రి రామ్మోహన్ నాయుడికి అంత కోపం ఎందుకంటే..!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల అహ్మదాబాద్ లో జరిగిన ఎయిరిండియా ఘోర విమాన ప్రమాదంతో దేశం ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతికి గురైన సంగతి తెలిసిందే. ఆ విషాదం నుంచి బాధిత కుటుంబాలు ఇంకా తేరుకోలేకపోతున్నాయి. మరోవైపు ఈ ఘటనపై ఏఏఐబీ దర్యాప్తు చేస్తోంది.. ఇప్పటికే ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. ఈ సమయంలో.. ఈ ప్రమాదంపై విదేశీ మీడియా రకరకాల కథనాలు వండి వార్చేస్తోంది.ప్రధానంగా... అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్లే కారణం అన్నట్లుగా రకరకాల కథనాలు ప్రసారం చేస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై ఇప్పటికే భారత పైలట్ల సమాఖ్య స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యింది. క్షమాపణలు చెప్పాలంటూ అంతర్జాతీయ మీడియా సంస్థలకు లీగల్ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సాక్షిగా పాశ్చాత్య మీడియాపై మంత్రి రామ్మోహన్ నాయుడు మండిపడ్డారు.

అవును... ఈ రోజు నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో... ఇటీవల అహ్మదాబాద్ లో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదంపై రాజ్యసభలో చర్చ జరిగింది. దీనిపై విపక్షాలు అడిగిన ప్రశ్నలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సమాధానమిచ్చారు. ఈ నేపథ్యంలోనే... ఈ ప్రమాదంపై విదేశీ మీడియాపై మండిపడ్డారు.

ఈ సందర్భంగా స్పందించిన రామ్మోహన్ నాయుడు... అహ్మదాబాద్ లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై ప్రాథమిక నివేదిక వచ్చిందని.. దాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. అయితే.. ఈ దర్యాప్తుపై తుది నివేదిక వచ్చాకే మరిన్ని వివరాలు తెలుస్తాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ ప్రమాదంపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్విస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పారదర్శకంగా దర్యాప్తు జరుపుతోంది కానీ, ఈలోపే విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సొంత అభిప్రాయాలు చెప్పకూడదని.. నిబంధనల ప్రకారమూ, అంతర్జాతీయ ప్రోటోకాల్ కు అనుగుణంగానే దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.ఇదే క్రమంలో... ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానంలోని బ్లాక్ బాక్స్ ల నుంచి డేటాను విజయవంతంగా సేకరించామని చెప్పిన కేంద్రమంత్రి... ప్రమాద సమయంలో విమానంలో ఏం జరిగిందన్నది తుది నివేదిక వచ్చిన తర్వాత మాత్రమే తెలుస్తుందని అన్నారు. అప్పటివరకు దర్యాప్తు ప్రక్రియను ప్రతిఒక్కరూ గౌరవించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# నిధుల గోస.. ఎమ్మెల్యేల గుసగుస.. !

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎస్.... మీరు చదివించి కరెక్టే. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు చాలా మంది.. పార్టీలకు అతీతంగా ఇదే విషయం చర్చిస్తున్నారు. ఏడాది అయినప్పటికీ.. నియోజకవర్గాలకు అభివృద్ధి నిధుల గురించి ప్రభుత్వం ఇప్పటి వరకు చర్చించడం లేదు. పైగా.. ఆర్థిక పరిస్థితులు బాగోలేదని చెబుతోంది. వాస్తవానికి ఎమ్మెల్యేలకు నియోజకవర్గం అభివృద్ధి నిధులు కేటాయించాలి. ఇది నిబంధన కూడా. కానీ.. ఏడాది కాలం దాటిపోయాక కూడా.. ఇప్పటి వరకు చంద్రబాబు నిధుల గురించిఎక్కడా ప్రస్తావించడం లేదు.దీంతో ప్రస్తుతం 50 వరకు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పర్యటించి.. సుపరిపాలనలో తొలి అడుగు కార్య క్రమం నిర్వహించినప్పుడు.. స్థానికంగా.. ఉన్న సమస్యలపై ప్రజల నుంచి విమర్శలతోపాటు ప్రశ్నలు కూడా వస్తున్నాయి. గత ఎన్నికలలో తమ ప్రాంతంలో విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేస్తామన్నారని. .కానీ ఇప్పటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదని చెప్పుకొచ్చారు. దీనిపై ఓ ఎమ్మెల్యే మౌనం వహించారు. ఇది చిన్నదే అయినా.. చేసేందుకు నిధులులేవు.గత 2014-19 మధ్య చంద్రబాబు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించారు. ప్రతి ఆరుమాసాలకు కనీసంలో కనీసం 2 కోట్ల రూపాయల వరకు వెచ్చించారు. అయితే.. ఇప్పుడు ఆ మాటేలేదు. వైసీపీ హయాంలోనూ.. ఇలానే జరిగింది. ముందు అసెంబ్లీ వేదికగా అప్పటి సీఎం జగన్.. ప్రతి నియోజకవర్గానికి రూ. 50 కోట్ల వరకు నిధులు ఇస్తామని.. చంద్రబాబు నియోజకవర్గం కుప్పానికి కూడా నిధులు ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. చివరకు ఎవరికీ.. రూపాయి నిధులు ఇవ్వలేదు. దీనికి కారణం.. ప్రజలకు ఇస్తున్న సంక్షేమానికే నిధులు సరిపోవడం లేదని తేల్చడమే.కట్ చేస్తే.. ఇప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఒకవైపు సంక్షేమం.. మరోవైపు.. కేంద్రం నుంచి తెస్తున్న నిధులతో ప్రభుత్వమే నేరుగా రహదారుల నిర్మాణం చేపట్టడంతో ఇక, నేరుగా ఎమ్మెల్యేలకు నిధులు ఎందుకు? అన్న ధోరణిలో ప్రభుత్వం వ్యవహరిస్తోందన్న గుసగుస వినిపిస్తోంది. బహుశ అందుకే కాబోలు.. గుడివాడ, నెల్లూరు రూరల్, పరుచూరు నియోజకవర్గాల్లో ఇతర మార్గాల్లో నిధులు సేకరించి పనులు చేస్తున్నారు. మరి ఇదే పద్ధతి అన్ని నియోజకవర్గాల్లోనూ సాగితే ఎలా? అనే ప్రశ్న తలెత్తుతోంది.

# హస్తినలో ఆంధ్రా రాజకీయం... జగన్ ముందు రెండు ఆప్షన్స్!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు లిక్కర్ స్కామ్ కేసు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ప్రధానంగా వైసీపీ ఎంపీ, ఆ పార్టీ కీలక నేత మిథున్ రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేయడం, కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించడంతో ఈ వ్యవహారం మరింత హాట్ టాపిక్ గా మారింది. ఈ నేపథ్యంలో జగన్ రెండు రకాల ఆలోచనలు చేస్తున్నారని తెలుస్తోంది.అవును... ఏపీ రాజకీయాల్లో లిక్కర్ స్కామ్ కేసు తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ, వైసీపీలోని కీలక నేతలు వరుసగా అరెస్టులు అవుతున్న వేళ.. జగన్ కీలక చర్చలు జరుపుతూ సమాలోచనలు చేస్తున్నారని అంటున్నారు. ఇందులో భాగంగా.. హస్తిన వెళ్లి కేంద్రంలోని పెద్దలతో చర్చలు జరపడం ఒకటి కాగా... సుప్రీంకోర్టు మెట్లెక్కడం మరొకటని అంటున్నారు.వాస్తవానికి లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి కంటే ముందు 11 మందిని అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటివరకూ పెద్దగా ఈ విషయం హాట్ టాపిక్ గా మారినట్లు కనిపించలేదని అంటున్నారు! అయితే.. మిథున్ రెడ్డి అరెస్ట్ అనంతరం హాట్ టాపిక్ గా మారింది. పైగా సిట్ ఛార్జ్ షీట్ లో పలుమార్లు జగన్ పేరు ప్రస్థావించడంతో ఈ విషయం వైరల్ గా మారింది.దీనికి తోడు... ఇప్పటివరకూ అరెస్టు అయినవన్నీ చిన్న తిమింగలాలు అని.. అసలైన అతిపెద్ద తిమింగలం త్వరలో అరెస్ట్ కాబోతుందంటూ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నేతలు వరుసగా సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ శ్రేణుల్లోనూ ఆందోళన నెలకొందనే చర్చ తెరపైకి వచ్చింది.ఈ సమయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్.. పార్టీ ముఖ్య నేతలతో కీలక మంత్రాంగం చేశారని తెలుస్తోంది. ఇందులో భాగంగా.. తొలి ప్రయత్నంగా ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం! ఈ క్రమంలో... తానే స్వయంగా వెళ్లి ఢిల్లీలో ఈ కేసుల గురించి ఫిర్యాదు చేయాలని, కేంద్రంలోని పెద్దలకు వివరించాలనే యోచనలో ఉన్నారని



అంటున్నారు.అదే విధంగా ఢిల్లీ కేంద్రంగా తన అయిదేళ్ల కాలంతో పాటుగా 2014-19 మధ్య కాలంలో జరిగిన మద్యం లావా దేవీల గురించి వివరించాలని జగన్ భావిస్తున్నారని తెలుస్తోంది. ఇదే సమయంలో కూటమి ఏడాది పాలనలో ఏపీలో మద్యం ఏరులై పారుతుందని.. బెల్ట్ షాపుల వ్యవహారం గురించి ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. పైగా... హస్తినలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్న ఈ సమయంలో వెళ్తే కలవాలనుకుంటున్న నేతలంతా అందుబాటులో ఉండే అవకాశం ఉందని పలువురు నేతలు జగన్ కు సూచించినట్లు చెబుతున్నారు. పార్లమెంట్ లోనూ ఏపీలో కేసుల వ్యవహారం పైన ప్రస్తావించాలని వైసీపీ ఎంపీలు భావిస్తున్నారని అంటున్నారు. అయితే... కేంద్రంలోనూ టీడీపీ కీలక భాగస్వామిగా ఉండటంతో జగన్ ఈ ఫిర్యాదుల వ్యవహారంపై మంగళవారం అంతిమ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు... ముందుగా ఈ కేసుల విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలనే ఆలోచన పైన కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై

సీనియర్ న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్లు చెబుతున్నారు. మరోవైపు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఏపీలో గత ప్రభుత్వ హయాంలోని లిక్కర్ స్కామ్ అంశాన్ని లేవనెత్తుతామని టీడీపీ ఎంపీలు చెబుతున్నారు. ఈ విషయంలో వదిలిపెట్టేది లేదని ఏపీ బీజేపీ నేతలు స్టేట్ మెంట్లు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో హస్తిన కేంద్రంగా ఏపీ రాజకీయం ఎలాంటి మలుపులు తిరగబోతుందనేది వేచి చూడాలి.

# జయహెూ భారత్.. ఐఎంఓ పోటీల్లో 7వ ర్యాంక్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాలోని సన్షిన్ కోస్ట్‌లో జరిగిన ప్రతిష్టాత్మక 66వ అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్ (%×మీ%)లో భారతదేశం అద్భుతమైన ప్రదర్శనతో సత్తా చాటింది. మొత్తం 110 దేశాలు పాల్గొన్న ఈ గణిత మహాసంగ్రామంలో భారత్ 7వ స్థానం దక్కించుకుని, ప్రపంచ గణిత రంగంలో తన మేధస్సును మరోసారి నిరూపించుకుంది.

ఆరుగురు ప్రతిభావంతులైన విద్యార్థులతో కూడిన భారత జట్టు మొత్తం 6 పతకాలను సాధించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చింది. వీరిలో ముగ్గురు విద్యార్థులు స్వర్ణ పతకాలు , ఇద్దరు విద్యార్థులు రజత పతకాలు , ఒకరు కాంస్య పతకం సాధించారు. భారత్‌కు కేటాయించిన గరిష్ట స్కోరు 252లో, మన విద్యార్థులు 193 స్కోర్‌తో ఆకట్టుకున్నారు. %×మీ% చరిత్రలో భారత్‌కు మూడు స్వర్ణ పతకాలు లభించడం ఇది రెండోసారి కావడం విశేషం. ఇంతకుముందు 1998లో మొదటిసారి ఈ ఘనతను సాధించింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ ఫీట్‌ను మళ్లీ సాధించడం భారత గణిత విద్యార్థుల నిరంతర కృషికి, అంకితభావానికి నిదర్శనం. ఈ అద్భుతమైన విజయం వెనుక విద్యార్థుల అవిశ్రాంత కృషి, టీచర్ల చక్కటి మార్గనిర్దేశం, తల్లిదండ్రుల నిరంతర మద్దతు ఉన్నాయని జాతీయ స్థాయి అకాడమీలు ప్రశంసించాయి. ఈ విజయం భారత యువతలో గణితం పట్ల ఆసక్తిని మరింత పెంచుతుందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలకు మార్గం సుగమం చేస్తుందని ఆశిస్తున్నారు.ప్రపంచ గణిత రంగంలో భారత మేధో సంపత్తికి మరోసారి గుర్తింపు తెచ్చిన ఈ యువ మేధావులకు యావత్ దేశం తరపున శుభాకాంక్షలు! వారి భవిష్యత్తు మరింత వెలుగులు చిందించాలని ప్రతి భారతీయుడూ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాడు.

# విజయసాయిరెడ్డి షాకింగ్ ట్వీట్...పొలిటికల్ వైరల్

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ పునాదుల నుంచి ఉంటూ జగన్ కి చేదోడు వాదోడుగా మెలిగిన విజయసాయిరెడ్డి ఇపుడు మాజీ పొలిటీషియన్. ఆయన ఆరేడు నెలల క్రితం వైసీపీని వీడారు. ఆ పార్టీ పార్టీ సభ్యత్వం తో పాటు రాజ్యసభ సీటుని ఇంకా మూడున్నరేళ్ల పదవీ కాలం ఉండగానే వదులుకున్నారు.ఇక ఆయన బీజేపీలో చేరుతారని ఆ మధ్యన పుకార్లు షికారు చేశాయి. ఇక ఆయన వైసీపీకి ఎదురు నిలిచారు. ఒక దశలో జగన్ కోటరీ మీద తీవ్ర విమర్శలు చేస్తూ వచ్చారు ఇపుడు చూస్తే సైలెంట్ అయ్యారు. గత కొంతకాలంగా ఆయన ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పొలిటికల్ ట్వీట్ అయితే ఒక్కటి కూడా రాలేదు. కానీ సడెన్ గా మాత్రం ఆయన షాకింగ్ ట్వీట్ వేసారు.




అది కూడా పొలిటికల్ గా వైరల్ అయ్యేలా ఆ ట్వీట్ ఉంది. ఇంతకీ విజయసాయిరెడ్డి చూస్తే విజయసాయిరెడ్డి బిగ్ ట్విస్ట్ ఇచ్చారే అన్నట్లుగానే ఉంది. సోమవారం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పుట్టిన రోజు. ఆయన పుట్టిన రోజుని కాంగ్రెస్ అగ్ర నేతలు అంతా ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ సహా కాంగ్రెస్ ఎంపీలు అంతా కలిసి ఆయన చేత కేక్ కట్ చేయించారు.సరిగ్గా ఇదే సందర్భంలో విజయసాయిరెడ్డి ఊహించని విధంగా ఖర్గేకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోనే సీనియర్ మోస్ట్ పొలిటీషియన్లలో ఒకరు ఆయన అని కితాబు ఇచ్చారు ఆయనకు మంచి ఆరోగ్యం కలగాలని దేశానికి మరింతగా సేవ చేయాలని కోరుకుంటున్నట్లుగా ట్వీట్ లో పేర్కొన్నారు.

ఇక పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం అయిన నేపథ్యంలో సజావుగా సమావేశాలు సాగాలని విజయసాయిరెడ్డి కోరుకున్నారు. నిర్మాణాత్మకంగా సమావేశాలు సాగాలని ఆటంకాలు లేకుండా ఉండాలని ఆశించారు. అంతే కాదు చర్చల ద్వారా ప్రభుత్వాన్ని జవాబుదారీగా చేసినపుడే ప్రజాస్వామ్యం ఉత్తమంగా పనిచేస్తుందని కూడా ఆయన సూచించడం విశేషం.పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ కి ఆయన ఈ సూచన చేయడం విశేషం అని అంటున్నారు. ఇక విజయసాయిరెడ్డి రాజకీయాలకు దూరంగా ఉన్నా ఆయన ఏదో నాటికి తిరిగి వైసీపీలో చేరుతారని కూడా పుకార్లు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఆయన సైలెంట్ గా ఉంటూనే కాంగ్రెస్ అధ్యక్షుడుకి గ్రీట్ చేయడం విశేషం.కాంగ్రెస్ అంటే అంత ఎత్తున లేచే వైసీపీలో నిన్నటి దాకా పనిచేసిన నాయకుడిగా విజయసాయిరెడ్డి ఉన్నారు. కాంగ్రెస్ పెట్టిన కేసుల వల్ల ఆయన కూడా జగన్ తో పాటు 16 నెలల పాటు జైలు జీవితాన్ని అనుభవించారు. కాంగ్రెస్ ని ఆయన కూడా వైసీపీలో ఉన్నపుడు పూర్తిగా వ్యతిరేకించడమే కాకుండా ఎండగడుతూ వచ్చారు.ఇక ఆయన జాతీయ రాజకీయాలలో చూస్తే బీజేపీ పెద్దలకు బహు దగ్గర అయ్యారు. వారితో సన్నిహిత సంబంధాలు నెరిపారు. ఆయన రాజ్యసభలో వైసీపీ ఫ్లోర్ లీడర్ గా ఉండగా అనేక సందర్భాలలో చర్చల సందర్భంగా కాంగ్రెస్ నే విమర్శిస్తూ వచ్చిన సంగతినీ అంతా చూశారు కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ బీజేపీకి అనుకూలంగా ఆయన పెద్దల సభలో గళం విప్పడమూ జరుగుతూ వచ్చింది.ఇక మల్లికార్జున ఖర్గే పుట్టిన రోజు ఈ ఏడాదే రాలేదు. ఆయన ఎనభై ఏళ్ళకు పైబడిన కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు. మరి ఇన్ని పుట్టిన రోజులూ లేని ట్వీట్ ఇపుడే విజయసాయిరెడ్డి చేయడం వెనక ఏమి ఉంటుంది అన్నదే రాజకీయంగా చర్చగా ఉంది. ఆయనకు బీజేపీ పెద్దల నుంచి పెద్దగా స్పందనలు లేకపోవడంతో రూట్ ఏమైనా మార్చి కొత్త పాలిటిక్స్ కి తెర తీస్తున్నారా అన్న చర్చ అయితే సాగుతోంది.దేశంలో కాంగ్రెస్ ఇపుడిపుడే పుంజుకుంటోంది. 2024 ఎన్నికల్లో బీజేపీకి సొంతంగా మెజారిటీ రాలేదు. మరో నాలుగేళ్ళ తర్వాత జరిగే ఎన్నికల్లో మరింతగా యాంటీ ఇంకెంబెన్సీ రావడం తథ్యం. మరి అదే కనుక జరిగితే కాంగ్రెస్ కి మరింత అడ్వాంటేజ్ అని అంటున్నారు. ఒక్కసారి కనుక కాంగ్రెస్ జాతీయ స్థాయిలో పుంజుకుంటే ఏపీలో కూడా పొలిటికల్ సీన్ మారుతుంది అన్నది కూడా ఉంది. మరి రాజకీయ వ్యూహకర్త అయిన సాయిరెడ్డి ఇవన్నీ ముందే ఊహించి హస్తంతో చెలిమికేనా ఈ ట్వీట్ వేశారు అన్నది చర్చగా ఉందిట.

## ఇంత సన్నగా మారిపోయావేంటి బ్రో.. 2 నెలల్లో 17 కేజీలు తగ్గిన సర్ఫరాజ్





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యువ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ కు ప్రస్తుతం జరుగుతున్న ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ లో చోటు దక్కలేదు. కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి సీనియర్ క్రికెటర్లు టెస్ట్ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించినా.. కనీసం టీమిండియా స్క్వాడ్ లో కూడ సర్ఫరాజ్ స్థానం లేకపోవడం విచారకరం. సర్ఫరాజ్ ఈ సిరీస్ లో చోటు దక్కించుకోకపోయినా తన ఫిట్ నెస్ పై ఫోకస్ చేశాడు. కఠిన డైట్ చేస్తూ కేవలం రెండు నెలల్లోనే 17 కిలోల శరీర బరువు తగ్గి స్లిమ్ అండ్ ట్రిమ్ లుక్ తో కనిపించి ఆశ్చర్యానికి గురి చేశాడు. సోషల్ మీడియాలో షేర్ చేసిన చిత్రంలో సన్నగా కనిపిస్తూ వైరల్ గా మారుతున్నాడు.

రంజీ ట్రోఫీకి నెలకు ముందు సర్ఫరాజ్ ఈ లుక్ లో కనిపించి హాట్ టాపిక్ గా మారాడు. రెండు నెలల క్రితం ఇంగ్లాండ్ తో సిరీస్ కు ముందు 10 ఈ ముంబై బ్యాటర్ కఠినమైన డైట్ ప్లాన్ చేసి 10 కిలోల బరువు తగ్గాడు. తర్వాత రెండు నెలలో మరో 17 కేజీలు తగ్గడం విశేషం. అతను ఫిట్ గా ఉండటానికి ఉడికించిన కూరగాయలు తినడంతో పాటు చికెన్ పూర్తిగా మానేసి ఫిట్ నెస్ పై ఫోకస్ చేశాడు. ఫిట్ నెస్ తో పాటు నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. రోజుకు రెండు పూటలా ప్రాక్టీస్ చేస్తున్నాడు. సర్ఫరాజ్ డెడికేషన్ పట్ల ప్రశంసల వర్షం కురుస్తుంది. సోషల్ మీడియాలో నెటిజన్స్ తో పాటు మాజీలు ఈ ముంబై క్రికెటర్ ను తెగ పొగిడేస్తున్నారు. సర్ఫరాజ్ తన చివరి టెస్టును గత ఏడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్ XIతో ఆడాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో సర్ఫరాజ్ ఎంపికైనా ఒక్క మ్యాచ్ లో కూడా ఆడే అవకాశం రాలేదు. దీనికి తోడు గాయం కారణంగా 2024-25 రంజీ ట్రోఫీకి దూరమయ్యాడు. 2024 ఫిబ్రవరి 15 రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సర్ఫరాజ్ తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్ లోనే రెండు ఇన్నింగ్స్ ల్లో హాఫ్ సెంచరీలు చేసి సత్తా చాటాడు. ఓవరాల్ గా ఆరు టెస్టుల్లో ఇండియా తరపున 371 పరుగులు చేశాడు.

## ఆమ్లా ఆల్‌టైం బెస్ట్ బ్యాటర్స్ వీరే.. ఆరుగురిలోనూ సచిన్ పేరు లేదు



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా వెటరన్ బ్యాట్స్‌మన్ హషీమ్ ఆమ్లా ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి ఆరు సంవత్సరాలు అయింది. ఫార్మాట్ ఏదైనా నిలకడకు మారు పేరుగా నిలిచాడు. ఫార్మాట్ కు తగ్గట్టు టెక్నిక్ మార్చుకొని జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అంతర్జాతీయ క్రికెట్ లో అన్ని ఫార్మాట్ 18000 పైగా పరుగులు చేసిన ఈ సౌతాఫ్రికా మాజీ ఓపెనర్.. ప్రస్తుతం వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 టోర్నీ ఆడుతున్నాడు. శనివారం ( జూలై 19) వెస్టిండీస్ ఛాంపియన్స్‌తో జరిగిన మ్యాచ్ లో ఆడిన ఆమ్లా..18 బంతుల్లో 15 పరుగులు చేశాడు. అతను తదుపరి మ్యాచ్‌లో జూలై 22న నార్తాంప్టన్‌లో ఇండియా ఛాంపియన్స్‌తో ఆడనున్నాడు. వెస్టిండీస్ ఛాంపియన్స్‌తో మ్యాచ్ ముగిసిన తర్వాత స్టార్ స్పోర్ట్స్ కోసం షెఫాలి బగ్గాతో జరిగిన సంభాషణలో ఆమ్లాను వరల్డ్ లో ముగ్గురు బెస్ట్ బ్యాటర్లను ఎంచుకోవాలని అడిగారు. ఆమ్లా మాట్లాడుతూ ఇది చాలా కష్టమైందని చెప్పాడు. చాలా సంవత్సరాలుగా నేను ఆరాధించే గొప్ప వ్యక్తుల్లో బ్రియాన్ లారా, స్టీవ్ వా, జాక్వెస్ కలిస్ నా ఫేవరేట్స్. వీరు ముగ్గురు కాకుండా విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్, లెజెండరీ సర్ వివియన్ రిచర్డ్స్‌లను కూడా ప్రముఖ పేర్లుగా చెప్పుకొచ్చాడు. ఆమ్లా చెప్పిన పేర్లలో బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరు లేకపోవడం చాలా మందికి ఆశ్చర్యానికి గురి చేసింది.

42 ఏళ్ల ఆమ్లా 15 ఏళ్ల ఇంటర్నేషనల్ కెరీర్‌లో అన్ని ఫార్మాట్‌ల్లో కలిపి349 మ్యాచ్‌లాడి 18000 పైచిలుకు పరుగులు చేశాడు. ఇందులో 55 సెంచరీలు, 88 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 181 వన్డేల్లో 8113 పరుగులు చేశాడు. వీటిలో 27 సెంచరీలు, 39 హాఫ్ సెంచరీలున్నాయి. 124 టెస్టులు ఆడిన ఆమ్లా 9282 పరుగులు చేశాడు. ఇందులో 28 సెంచరీలుండగా, 41 హాఫ్ సెంచరీలున్నాయి. సౌతాఫ్రికా తరపున అత్యధిక టెస్టు పరుగులు చేసిన రెండో ఆటగాడు హషీమ్ ఆమ్లా నిలిచాడు. ముందుగా జాక్వెస్ కలిస్ ఉన్నాడు. 2012లో ది ఓవల్‌లో ఇంగ్లండ్‌పై ఆమ్లా చేసిన 311పరుగులు అతని కెరీర్ లో అత్యుత్తమమైనది. ఇక 44 టీ20ల్లో ఆమ్లా 8 హాఫ్ సెంచరీలతో 1277 రన్స్ చేశాడు.

## మనం మనుషులం.. అసూయ కలగడం సహజం: హర్భజన్ సింగ్ సూటి ప్రశ్నకు అశ్విన్ రిప్లై




**హైదరాబాద్ పెన్ పవర్:** స్పిన్ దిగ్గజాలు రవిచంద్రన్ అశ్విన్, హర్భజన్ సింగ్ భారత క్రికెట్ చరిత్రలో తమదైన ముద్ర వేశారు. ముఖ్యంగా టెస్టుల్లో వీరు టీమిండియాకు వెన్నుముకల నిలిచారు. అనీల్ కుంబ్లే తర్వాత గొప్ప స్పిన్నర్లుగా నిలిచారు. హర్భజన్ 103 టెస్టులు ఆడి 32.46 సగటుతో 417 వికెట్లు పడగొట్టాడు. వీటిలో 25 ఐదు వికెట్లు.. ఐదు సార్లు టెస్ట్ మ్యాచ్ ఇన్నింగ్స్ లో పది వికెట్ల ఘనతలు ఉన్నాయి. మరోవైపు అశ్విన్ 106 టెస్టుల్లో 24 యావరేజ్ తో 537 వికెట్లు పడగొట్టాడు. వీటిలో 37 సార్లు ఐదు వికెట్లు.. ఎనిమిది సార్లు పది వికెట్ల ఘనతలు ఉన్నాయి. వీరిద్దరూ అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించారు. అశ్విన్, హర్భజన్ సింగ్ తమ మధ్య గతంలో విభేదాలు ఉన్నట్టు వార్తలు వచ్చాయి. అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్ లో ఎంట్రీ ఇచ్చిన తర్వాత హర్భజన్ సింగ్ కు కాంపిటీషన్ గా మారాడు. అశ్విన్ అద్భుత బౌలింగ్ కారణంగానేహర్భజన్ కు భారత జట్టులో స్థానం పోయిందనే పుకార్లు ఉన్నాయి. వీరిద్దరి మధ్య ఉన్న విబేధాల గురించి వస్తున్న పుకార్ల గురించి ఎట్టకేలకు మౌనం వీడారు. ఆష్‌తో కలిసి కుట్టి స్టోరీస్ సీజన్ 3 కోసం విడుదల చేసిన టీజర్‌లో అశ్విన్, హర్భజన్ ఇద్దరూ కలిసి తమపై వచ్చిన ఊహాగానాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా హర్భజన్ బహిరంగంగా అడిగిన ఒక ప్రశ్న వైరల్ గా మారుతోంది. హర్భజన్ మాట్లాడుతూ.. "నేను నిన్ను చూసి అసూయపడుతున్నానని నువ్వు నమ్ముతావా? నువ్వు ఈరోజు నాతో ఇక్కడ ఉన్నావు. మనం చాలాసేపు మాట్లాడాము. నేను అలా భావించే వ్యక్తినని నువ్వు నిజంగా అనుకుంటున్నావా?" అని అడిగాడు. దానికి అశ్విన్ సానుకూలంగా స్పందించాడు. " మీరు ఎప్పుడైనా అసూయపడినా, అందులో అర్థం ఉంది. ఇది మనం అర్థం చేసుకోవాలి. అదే నా ఉద్దేశ్యం. నేను దానిని ఎప్పుడూ ప్రతికూలంగా తీసుకోను. ఎందుకంటే మనమందరం మనుషులమే. అలాంటి భావాలు తలెత్తడం సహజం." అని అశ్విన్ బదులిచ్చాడు. వాషింగ్టన్ సుందర్‌ను ప్లేయింగ్ XIలో తన కంటే ముందుగా ఎంపిక చేస్తున్నందున.. రిటైర్మెంట్ నిర్ణయించుకున్నాననే సూచనను అశ్విన్ తిరస్కరించాడు . "నేను వాషింగ్టన్ సుందర్ వల్లే రిటైర్ అయ్యానని కొందరు అనుకుంటున్నారు. అతను ఇప్పుడు వెలుగులోకి వచ్చాడు. కానీ ఇదంతా ఇతరులు చూసే విధానంలో ఉంటుంది". అని అశ్విన్ ఈ సందర్భంగా తెలిపాడు.

# డేంజర్ లో శ్రీలీల కెరీర్..?

ధమాకా బ్యూటీ శ్రీలీల కెరీర్ డేంజర్ జోన్ లో ఉందా అంటే అవుననే చెప్పాలి. ఎందుకంటే శ్రీలీల సినిమాలు మొదలో సక్సెస్ అందుకున్నాయి కానీ రాను రాను ఆమె సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి ఫలితాలు ఇవ్వట్లేదు. తన డాన్స్ ఎనర్జీతో మెప్పిస్తున్నా కూడా ఎందుకో శ్రీలీల సినిమాలు సూపర్ హిట్ అవ్వట్లేదు. శ్రీలీల రీసెంట్ గా జూనియర్ సినిమాతో వచ్చింది. ఆ సినిమాలో కిరీటికి జతగా నటించింది శ్రీలీల. వైరల్ వయ్యారి సాంగ్ తో జూనియర్ సినిమా చూసేందుకు బజ్ తెచ్చినా కూడా సినిమా మాత్రం మొదటి షో నుంచే రొటీన్ సినిమా అనే టాక్ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో శ్రీలీల రోల్ కేవలం డాన్స్ ల వరకే అనేలా ఉంది. శ్రీలీల సినిమాలో ఉంటే సాంగ్స్ సూపర్ హిట్.. డాన్స్ లు దద్దరిల్లిపోతాయి. కానీ సినిమాల్లో మాత్రం అంత స్టఫ్ ఉండట్లేదు.

గుంటూరు కారం సినిమా తర్వాత శ్రీలీల పెద్దగా సినిమా ఆఫర్లు అందుకోలేదు. వరుస ఫ్లాపులు ఆమె కెరీర్ ని రిస్క్ లో పడేస్తున్నాయి. కేవలం డాన్స్ లు, సినిమాకు ఉపయోగపడని సీన్స్ ఉన్నంత మాత్రాన హీరోయిన్ కి క్రేజ్ వస్తుందని చెప్పడం కష్టం. మరి శ్రీలీల ఎందుకు స్టోరీ సెలక్షన్ లో అంత తొందరపడుతుందని అనుకుంటున్నారు. కేవలం రెమ్యునరేషన్ ల కోసమే అయితే ఇలానే కెరీర్ మూడు నాళ్ల ముచ్చట అవుతుంది. అలా కాకుండా కాస్త కథాబలం ఉన్న సినిమాలు, పాత్రలు చేస్తేనే శ్రీలీల కొన్నాళ్లు సినిమాలు చేయగలుగుతుంది. జూనియర్ శ్రీలీల ఫాలోవర్స్ ని కూడా డిజప్పాయింట్ చేసింది. ఇక అమ్మడు ప్రస్తుతం మాస్ మహారాజ్ తో మాస్ జాతర సినిమా చేస్తుంది. ఆ సినిమాతో అయినా హిట్ కొడుతుందేమో చూడాలి. ఇదే కాదు శ్రీలీల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా నటిస్తుంది. హరీష్ శంకర్ డైరెక్షన్ లో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. అది ఎలాగు పవర్ స్టార్ సినిమా కాబట్టి దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శ్రీలీలను మళ్లీ సరైన ట్రాక్ లో పెట్టే బాధ్యత రవితేజ, పవన్ కళ్యాణ్ సినిమాలు తీసుకున్నాయి. ఆ రెండు సినిమాలు సక్సెస్ అయితే మళ్లీ శ్రీలీల తెలుగులో దూకుడు పెంచే అవకాశం ఉంటుంది.





తమన్నా భాటియా గ్లామర్‌ని పునర్నిర్వచించింది



మేఘ చంద్ర పాత్రలో కోమలీ ప్రసాద్ యొక్క స్టైలిష్ అవతార్లు తప్పవు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com